SK1 NEWS HD
www.seemakiranam.com
www.seemakiranamnews.com
epaper.seemakiranam.com
ప్రచురణ : కర్నూలు & శ్రీ పొట్టి శ్రీ రాములు నెల్లూరు జిల్లా.

సమాజాభివృద్ధి కోసం మా అక్షర పోరాటం

# సీమకిరణం

SEEMAKIRANAM TELUGU DAILY
ఎడిటర్ : యస్. నజీర్ అహ్మద్ బాషా
జాతీయ తెలుగు దినపత్రిక
PUBLISHED BY : KURNOOL & SRI POTTI SRIRAMULU NELLORE DISTRICT

ప్రచురణ : కర్నూలు, నెల్లూరు. | ఎడిటర్ : ఎస్. నజీర్ అహ్మద్ భాష | సంపుటి : 08 సంచిక : 856 | పేజిలు : 04, వెల రూ. 2 రూ/ | గురువారం 16-07-2026

★నదుల అనుసంధానంతో ప్రతి ఎకరాకు నీరందిస్తామని స్పష్టీకరణ

★పట్టిసీమ ప్రాజెక్టుపై గత విమర్శలను ప్రసంగంలో తిప్పికొట్టిన చంద్రబాబు

★కార్యక్రమంలో పాల్గొన్న మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు

★మూడేళ్లలో 36 సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని సీఎం చంద్రబాబు ప్రకటన

★రూ. 35 వేల కోట్ల బడ్జెట్‌తో పనులు చేపడతామని వెల్లడి

★రాష్ట్ర జీవనాడి పోలవరం ప్రాజెక్టును మార్చి 2027 నాటికి పూర్తి చేస్తామని స్పష్టం

★గత ఐదేళ్లలో ప్రాజెక్టుల నిర్వహణ పూర్తిగా విఫలమైందని విమర్శలు

★కేఎల్ రావు జయంతి, పట్టిసీమ జలహారతి కార్యక్రమంలో కీలక హామీలు

★ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని పవిత్ర కృష్ణా-గోదావరి నదీ సంగమం వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు

## అది రాష్ట్ర ద్రోహం,
# దేశ ద్రోహంతో సమానం

కృష్ణా-గోదావరి పవిత్ర సంగమం వద్ద జలహారతి పట్టిన సీఎం చంద్రబాబు

పవిత్ర సంగమం వద్ద కృష్ణమ్మకు సీఎం చంద్రబాబు జలహారతి

రాష్ట్రాన్ని కరవు రహితంగా మార్చడమే లక్ష్యమన్న ముఖ్యమంత్రి



ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలోని పవిత్ర కృష్ణా-గోదావరి నదీ సంగమం వద్ద కృష్ణమ్మకు జలహారతి ఇచ్చి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, సమృద్ధిగా వర్షాలు కురిసి జలాశయాలు నిండాలని ఆకాంక్షిస్తూ వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య ఈ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, జలవనరులే అభివృద్ధికి మూలమని స్పష్టం చేశారు. నదుల అనుసంధానం ద్వారా రాష్ట్రంలోని ప్రతి ఎకరాకు సాగునీరు అందించి, రాష్ట్రాన్ని కరవు రహితంగా తీర్చిదిద్దడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పునరుద్ఘాటించారు. గోదావరి మిగులు జలాలను కృష్ణా బేసిన్‌కు మిగతా 2లో

## "ఔషధ మొక్కల స్థిరమైన సాగు, ఆర్థిక వృద్ధి,
# మార్కెటింగ్ మౌలిక సదుపాయాలు"

ఆయుష్ వైద్యానికి హబ్ గా ఆంధ్రప్రదేశ్
ఆయుర్వేద, యునాని, నేచురోపతి కళాశాలలు, ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రులతో ప్రాచీన వైద్యానికి పునర్ వైభవం
1500 ఆయుష్ డిస్పెన్సరీల ఆధునికీకరణ పనులు
మొత్తం రూ. 414 కోట్ల వ్యయం
ఔషధ మొక్కల పెంపకానికి ప్రోత్సాహం



ఆయుష్ వైద్యానికి ఆంధ్రప్రదేశ్ హబ్ గా మారుస్తున్నామని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖా మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. గత ప్రభుత్వ హయాంలో అత్యంత నిరాదరణకు గురైన ప్రాచీన ఆయుష్ వైద్యానికి పునరుజ్జీవం తెచ్చేందుకు రూ. 414 కోట్లతో అభివృద్ధి చర్యల్ని చేపట్టామని చెప్పారు. విజయవాడలోని తుమ్మలపల్లి క్షేత్రయ్య కళాక్షేత్రంలో బుధవారం "ఔషధ మొక్కల స్థిరమైన సాగు, ఆర్థిక వృద్ధి, మార్కెటింగ్ మౌలిక సదుపాయాలు" అంశంపై జరిగిన రాష్ట్ర సదస్సుకు ముఖ్య అతిథిగా మంత్రి సత్యకుమార్ హాజరయ్యారు. మిగతా 2లో

## వాస్తవాలు ఎదుర్కోలేకే..
## కూటమి నేతల వ్యక్తిగత దూషణలు




❄సాగునీటి ప్రాజెక్టులపై చంద్రబాబువి పచ్చి అబద్ధాలు

❄రాష్ట్రంలో క్షీణించిన శాంతిభద్రతలను కప్పిపుచ్చుకునేందుకే ఈ ఎత్తుగడలు

❄బూతులు మాని.. దమ్ముంటే వాస్తవాలతో బహిరంగ చర్చకు రండి

తాడేపల్లి: ప్రజా సమస్యలపై ప్రతిపక్షంగా తాము సంధించే ప్రశ్నలకు వాస్తవాలతో సమాధానం చెప్పలేకే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సహా కూటమి నేతలంతా దిగజారి వ్యక్తిగత దూషణలకు పాల్పడుతున్నారని వైయస్సార్‌సీపీ జనరల్ సెక్రటరీ గడికోట శ్రీకాంత్ రెడ్డి తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. వైఎస్. జగన్ కు రాష్ట్రవ్యాప్తంగా వస్తున్న విశేష ప్రజాదరణను చూసి ఓర్వలేకనే ఈ విధంగా తిట్ల పురాణానికి తెరతీశారని ఆయన మండిపడ్డారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. మిగతా 2లో

## "ఈ దుష్ట ప్రభుత్వ లాంఛనాలు వద్దని
# ముద్రగడ ఎప్పుడో చెప్పారు.

'ముద్రగడ చనిపోయినా చంద్రబాబు కక్ష సాధింపు'

●ప్రభుత్వ తీరుపై ముద్రగడ పద్మనాభం అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు.

●అధికారిక లాంఛనాలు వద్దన్నా కానీ, ప్రభుత్వం.. గార్డ్ ఆఫ్ హానర్ ఏర్పాటు చేసింది. ప్రభుత్వ లాంఛనాలు అవసరం లేదంటూ ముద్రగడ అభిమానులు ఆందోళనకు దిగారు.

●ముద్రగడలేని లోటును ఎవరూ పూడ్చలేరన్నారు. "ఈ దుష్ట ప్రభుత్వ లాంఛనాలు వద్దని ముద్రగడ ఎప్పుడో చెప్పారు.



ప్రభుత్వ తీరుపై ముద్రగడ పద్మనాభం అభిమానులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారిక లాంఛనాలు వద్దన్నా కానీ, ప్రభుత్వం.. మిగతా 2లో

## తెలంగాణలో పోక్సో చట్టం
# సమర్థవంతంగా అమలు చేయండి

మరింత పటిష్టంగా అమలు చేయండి

●పోక్సో చట్టంపై రేవంత్ రెడ్డికి పవన్ లేఖ

●షాబాద్ ఘటనపై రేవంత్ రెడ్డికి పవన్ కల్యాణ్ లేఖ

●పోక్సో చట్టాన్ని కఠినంగా అమలు చేయాలని విజ్ఞప్తి



తెలంగాణలో పోక్సో చట్టం సమర్థవంతంగా అమలు చేయడానికి తక్షణం చర్యలు చేపట్టాలని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోరారు. ఈ మేరకు బుధవారం జనసేన పార్టీ మిగతా 2లో

## దేశంలోనే ప్రభుత్వ ఆధ్వర్యంలోని
# తొలి ఏఐ యూనివర్సిటీ




⌘దేశంలో ఏఐ విద్య, టెక్నాలజీ, ఆవిష్కరణలకు సంబంధించి కర్ణాటకను ఒక ప్రముఖ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రంగం సిద్ధమైంది.

⌘విద్య, పరిశోధన, డిజిటల్ మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా రాష్ట్రం 'ఏఐ-స్థానిక కర్ణాటక'ను నిర్మించే దిశగా కృషి చేస్తుందని అన్నారు.

దేశంలో ఏఐ విద్య, టెక్నాలజీ, ఆవిష్కరణలకు సంబంధించి కర్ణాటకను మిగతా 2లో

# ఇరాన్‌పై భీకర దాడులకు ప్రణాళిక..

●సిచ్యుయేషన్ రూమ్‌లో ట్రంప్ ఎమర్జెన్సీ మీటింగ్

●పశ్చిమాసియా మరోసారి రణరంగంగా మారబోతుందా? వైమానిక దాడులతో దద్దరిల్లనుందా? మునుపటి కంటే.. భీకరంగా దాడులు జరగబోతున్నాయా? అంటే అవుననే సమాధానం వస్తోంది.ఖమేనీ అంత్యక్రియల తర్వాత ఇరాన్ వైఖరిలో మార్పులు కనిపిస్తున్నాయి.



పశ్చిమాసియా మరోసారి రణరంగంగా మారబోతుందా? వైమానిక దాడులతో దద్దరిల్లనుందా? మునుపటి కంటే.. భీకరంగా దాడులు జరగబోతున్నాయా? అంటే అవుననే సమాధానం వస్తోంది .ఖమేనీ అంత్యక్రియల తర్వాత ఇరాన్ వైఖరిలో మార్పులు కనిపిస్తున్నాయి. మిగతా 2లో

## రండి.. చట్టాన్ని ఎదుర్కోండి: షేక్ హసీనా రాకపై బంగ్లాదేశ్ సర్కార్ స్పందన

●ఈ ఏడాది చివరి నాటికి బంగ్లాదేశ్ వెళతానంటున్న షేక్ హసీనా

●హసీనాకు స్వాగతమన్న ప్రధాని రెహమాన్ సలహాదారు జాహెద్

●అయితే తనపై ఉన్న కేసులను హసీనా ఎదుర్కోవాలని వ్యాఖ్య



బంగ్లాదేశ్ మాజీ ప్రధాని షేక్ హసీనా మళ్లీ స్వదేశానికి తిరిగి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారనే వార్తలపై అక్కడి ప్రస్తుత ప్రభుత్వం అత్యంత దూకుడుగా స్పందించింది. మిగతా 2లో

## రోజుకు 280 మిలియన్ యూనిట్ల
# విద్యుత్ వినియోగం



❖వాతావరణ సవాళ్లను సమర్థంగా ఎదుర్కుంటున్నాం

❖దెబ్బతిన్న విద్యుత్ వ్యవస్థను సీఎం గాడిన పెడుతున్నారు

❖వరుసగా రెండో ఏడాది ట్రూ డౌన్ అమలు చేయబోతున్నాం

అమరావతి: దేశంలో ట్రూ-అప్ విధానాన్ని అమలు చేసిన ప్రభుత్వాలు ఉన్నప్పటికీ, ట్రూ-డౌన్ మిగతా 2లో

➢భీమవరంలో ఆక్వా రైతులతో జగన్ ముఖాముఖి

➢ఫీడ్, సీడ్ రేట్లను చంద్రబాబు మనుషులే ఫైనల్ చేస్తారని విమర్శ

➢చంద్రబాబు ప్రతి అడుగు మోసమేనని మండిపాటు

➢ముద్రగడ కుటుంబ సభ్యులను ఓదార్చిన జగన్

➢భారీ సంఖ్యలో తరలివచ్చిన అభిమానులు

➢రాష్ట్రంలో ఆక్వా రంగం సమస్యల సుడిగుండంలో ఉందని, ఆక్వా రైతులు దీనావస్థలో ఉన్నారని వైసీపీ అధినేత జగన్ ఆవేదన వ్యక్తం చేశారు.

➢భీమవరంలో ఆక్వా రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన జగన్... ఇష్టానుసారం ఫీడ్ ధరలు పెంచుకుంటూ పోతున్నారని ఆరోపించారు.

➢ధరల పెరుగుదలకు హేతుబద్ధత ఉండాలని, ఒక్క పంటకు కూడా గిట్టుబాటు ధర లేదని విమర్శించారు.

## చంద్రబాబు సానుభూతిపరులు సిండికేట్‌గా ఏర్పడి
# రైతులను దోచుకుంటున్నారు


ముద్రగడ పాడె మోసిన జగన్

నేను విన్నాను...!. నేను ఉన్నాను..!



రాష్ట్రంలో ఆక్వా రంగం సమస్యల సుడిగుండంలో ఉందని, ఆక్వా రైతులు దీనావస్థలో ఉన్నారని వైసీపీ అధినేత జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. భీమవరంలో ఆక్వా రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించిన జగన్... ఇష్టానుసారం ఫీడ్ ధరలు పెంచుకుంటూ పోతున్నారని ఆరోపించారు. ధరల పెరుగుదల కు హేతుబద్ధత ఉండాలని, ఒక్క పంటకు కూడా గిట్టుబాటు ధర లేదని విమర్శించారు. దున్నపోతు మీద వాన పడినట్టు ప్రభుత్వం తీరు ఉందని విమర్శించారు. ఆక్వా రంగం ఐదు లక్షల మందికి ఉద్యోగాలు కల్పిస్తుందని మిగతా 2లో

## ముద్రగడ గారి మరణం బాధాకరం, నేటి ప్రభుత్వం నిర్ణయం అభినందనీయం



❖ప్రఖ్యాత ఉద్యమ నాయకులు శ్రీ ముద్రగడ పద్మనాభం గారి మరణం అత్యంత విషాదకరం

❖ప్రజా సమస్యల పరిష్కారం కోసం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన ఉద్యమాలు, ప్రజా జీవితంలో అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయి.

ప్రఖ్యాత ఉద్యమ నాయకులు శ్రీ ముద్రగడ పద్మనాభం గారి మరణం అత్యంత విషాదకరం. ప్రజా సమస్యల పరిష్కారం కోసం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన ఉద్యమాలు, ప్రజా జీవితంలో అందించిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయి. వారి మరణం రాష్ట్రానికి తీరని లోటు. మిగతా 2లో

## ఇరాన్‌పై భీకర దాడులకు ప్రణాళిక..

శత్రువులపై కాలు దువ్వుతున్నట్లుగా కనిపిస్తోంది. శాంతి ఒప్పందం పేరుతో చర్చలు జరుపుతున్నా.. దాడులకు మాత్రం ఏ మాత్రం వెనకాడడం లేదు. ఇరు పక్షాలు కూడా పరస్పర దాడులకు దిగుతున్నాయి. దీంతో మధ్యప్రాచ్యం మరోసారి అట్టుడుకుతోంది. గత రాత్రి ఇరాన్‌లోని ప్రధాన లక్ష్యాలపై అమెరికా ఏడు గంటల పాటు భీకర దాడులు చేసింది. ఇప్పుడు మరోసారి అత్యంత భీకర స్థాయిలో దాడులు చేసేందుకు అమెరికా సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ వైట్‌హౌస్‌లోని అత్యంత భద్రత కలిగిన సిచ్యుయేషన్ రూమ్‌లో అత్యున్నత స్థాయి సమావేశం నిర్వహించారు. ఇరాన్‌కు భారీ నష్టం కలిగించి, హార్ముజ్ జలసంధిని తిరిగి తెరవడంతో పాటు అణు కార్యక్రమాన్ని నిలిపివేయాలనే అమెరికా డిమాండ్‌ను అంగీకరించేలా ఒత్తిడి తీసుకురావడమే ప్రధాన లక్ష్యంగా చర్చలు జరిగినట్లు అంతర్జాతీయ మీడియా పేర్కొంది. సిచ్యుయేషన్ రూమ్ సమావేశానికి ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్, విదేశాంగ మంత్రి మార్కో రుబియో, రక్షణ మంత్రి పీట్ హెగ్‌సెత్, జాయింట్ చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ ఛైర్మన్ జనరల్ డాన్ కేన్, సీఐఏ డైరెక్టర్ జాన్ ర్యాట్‌క్లిఫ్, వైట్‌హౌస్ ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్‌కాఫ్ సహా పలువురు కీలక అధికారులు హాజరైనట్లు సమాచారం. ఈ సమావేశంలో ఇరాన్‌లోని వ్యూహాత్మక లక్ష్యాలపై తీవ్ర స్థాయి దాడులకు కార్యాచరణ రూపొందించినట్లు తెలుస్తోంది. దీంతో రాబోయే రోజుల్లో యుద్ధం మరింత విస్తరించే అవకాశాలు ఉన్నాయని విశ్లేషకులు భావిస్తున్నారు. అమెరికా మీడియా ఆక్సియోస్ కథనం ప్రకారం.. ప్రస్తుతం అమెరికా లక్ష్యం హార్ముజ్ జలసంధి గుండా ప్రయాణించే నౌకలపై దాడులు చేసే ఇరాన్ సామర్థ్యాన్ని తీవ్రంగా బలహీనపరిచేలా కీలక లక్ష్యాలపై భారీ దాడులు నిర్వహించడం టార్గెట్‌గా పెట్టుకున్నట్లు తెలుస్తోంది. ఇటీవల కుదిరిన కాల్పుల విరమణ ఒప్పందం విఫలమైన తర్వాత ఇరాన్ మళ్లీ దాడులు ప్రారంభించింది. జోర్డాన్, కువైట్, బహ్రెయిన్‌లోని అమెరికా సైనిక స్థావరాలపై ఇరాన్ తాజా క్షిపణి దాడులు జరిపింది. దీనికి ప్రతిస్పందనగా అమెరికా మంగళవారం మధ్యాహ్నం నుంచి ఇరాన్ నౌకాశ్రయాలపై నౌకాదళ దిగ్బంధం అమలు ప్రారంభించింది. ఈ పరిణామంతో పశ్చిమాసియాలో పరిస్థితులు మరింత దిగజారిపోయాయి. ఇక సమావేశానికి ముందు ఫాక్స్ న్యూస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో ట్రంప్ మాట్లాడుతూ.. ఇరాన్‌పై వరుస దాడులు కొనసాగుతాయని హెచ్చరించారు. "ఈ రాత్రి తీవ్రంగా దాడి చేస్తాం.. రేపు ఇంకా తీవ్రంగా దాడి చేస్తాం.. ఆ తర్వాతి రోజు కూడా అదే కొనసాగుతుంది. వచ్చే వారం పరిస్థితి ఇరాన్‌కు మరింత కఠినంగా మారుతుంది." అని ట్రంప్ వ్యాఖ్యానించారు.

## రండి.. చట్టాన్ని ఎదుర్కోండి: షేక్ హసీనా రాకపై బంగ్లాదేశ్ సర్కార్ స్పందన

ఆమె ఢాకాకు రావాలనుకోవడాన్ని తాము మనస్ఫూర్తిగా స్వాగతిస్తున్నామని పేర్కొంటూనే.. దేశద్రోహం, మానవ హక్కుల ఉల్లంఘన కేసుల్లో మరణశిక్ష పడిన నేరస్థురాలిగా ఆమె చట్టాన్ని ఎదుర్కోవాల్సిందేనని స్పష్టం చేసింది. 2024 ఆగస్టులో జరిగిన ప్రజా తిరుగుబాటుతో బంగ్లాదేశ్‌ను వదిలి పారిపోయిన షేక్ హసీనా... ప్రస్తుతం భారత్ లో తలదాచుకుంటున్నారు. అయితే, ఈ ఏడాది చివరినాటికి ఆమె స్వచ్ఛందంగా ఢాకాకు చేరుకుని, తన 'అవామీ లీగ్' పార్టీని మళ్లీ బతికించేందుకు సన్నాహాలు చేసుకుంటున్నట్లు ఆమె సన్నిహిత వర్గాలు చెబుతున్నాయి. హసీనా రాకపై బంగ్లాదేశ్ ప్రధానమంత్రి తారిఖ్ రెహమాన్ సలహాదారు జాహెద్ ఉర్ రెహమాన్ సంచలన వ్యాఖ్యలు చేశారు. 2024 నాటి విద్యార్థుల ఉద్యమాన్ని ఉక్కుపాదంతో అణచివేసి, వందల మంది ప్రాణాలు తీసిన నేరాలపై హసీనా కోర్టులో పోరాడాలని ఆయన అన్నారు. దేశ ప్రజలంతా ఆమెకు పడిన మరణశిక్ష అమలు కావాలని కోరుకుంటున్నారని, ఆమె వస్తే న్యాయం జరుగుతుందని వ్యాఖ్యానించారు. అంతర్జాతీయ నేరాల ట్రైబ్యునల్ లో జరిగే ఈ విచారణ అంతా పారదర్శకంగా ఉంటుందని, ప్రపంచ దేశాల పరిశీలకులు దీనిని గమనించవచ్చని చెప్పారు. ఒకవేళ కోర్టు ఆమెను నిర్దోషిగా ప్రకటిస్తే దానికి కూడా తాము సిద్ధమేనని, హసీనా రాకపై ప్రభుత్వంపై ఎలాంటి ఒత్తిడి లేదని స్పష్టం చేశారు. గత ఏడాది నవంబర్‌లో ఢాకాలోని ప్రత్యేక ట్రైబ్యునల్... విద్యార్థుల నిరసనల అణచివేత కేసులో హసీనాకు ఆమె లేని సమయంలోనే మరణశిక్ష విధించింది. అయితే ఈ కేసులన్నీ రాజకీయ కక్షసాధింపు చర్యలేనని హసీనా కొట్టిపారేస్తున్నారు. అప్పటినుంచి ఆమెను తమకు అప్పగించాలంటూ బంగ్లాదేశ్ భారత్‌ను కోరుతోంది. హసీనా తాజా ప్రణాళికలపై భారత విదేశాంగ శాఖ అత్యంత జాగ్రత్తగా స్పందించింది. భారత విదేశాంగ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ మాట్లాడుతూ.. "ఈ విషయంలో మా విధానంలో ఎలాంటి మార్పు లేదు. నేరస్థుల అప్పగింత అనేది పూర్తిగా ఒక చట్టపరమైన ప్రక్రియ. దాని ప్రకారం ఏది జరగాల్సి ఉంటే అది చట్టబద్ధంగానే జరుగుతుంది" అని చెప్పారు.

## వాస్తవాలు ఎదుర్కోలేకే.. కూటమి నేతల వ్యక్తిగత దూషణలు

14 ఏళ్లు సీఎంగా ఉండి ఒక్క ప్రాజెక్టు కూడా నిర్మించని చంద్రబాబు, ప్రాజెక్టులన్నీ తానే కట్టానంటూ పచ్చి అబద్ధాలు ఆడుతున్నారని విమర్శించారు. రాష్ట్రంలో దళితులు, మహిళలపై దాడులు జరుగుతూ శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని.. వాటి నుంచి డైవర్ట్ చేయడానికే వ్యక్తిగత దూషణలకు దిగుతున్నారని తేల్చి చెప్పారు. ఇప్పటికైనా అసత్య ప్రచారాలు, బూతులు కట్టిపెట్టి.. దమ్ముంటే తాము లేవనెత్తుతున్న వాస్తవాలపై బహిరంగ చర్చకు రావాలని ఆయన కూటమి నేతలకు సవాల్ విసిరారు. చంద్రబాబు, లోకేష ఇద్దరు తండ్రి-కొడుకులు, కూటమి నాయకులు వేదిక ఏదైనా వ్యక్తిగత దూషణలు, అసత్యాలు మాట్లాడటమే ఏకైక పనిగా పెట్టుకున్నారు. వైఎస్. జగన్ ఉత్తరాంధ్ర, గోదావరి జిల్లాలతో సహా ఏ ప్రాంతానికి వెళ్లినా వస్తున్న విశేష జన ప్రభంజనాన్ని చూసి వీరు ఆందోళన చెందుతున్నారు. ఆ బాధను దిగమింగలేకనే వైయస్. జగన్ గారిపై వ్యక్తిగతంగా తిట్ల పురాణానికి తెరతీశారు. మాకు సంస్కారం అడ్డు వస్తుంది కాబట్టే బూతులు మాట్లాడం. అధికార పక్షం తిట్టే తిట్లను ప్రజల కోసమే భరిస్తాం, ప్రతిపక్షంగా ప్రజల పక్షానే నిలబడి వాస్తవాలను నిలదీస్తాం. వ్యవసాయం దండగ, ప్రాజెక్టులు దండగ అని పుస్తకాలు రాసిన చంద్రబాబు, నేడు వెలుగొండ ప్రాజెక్టు తానే పూర్తి చేశానని చెప్పడం హాస్యాస్పదం. 1996లో శంకుస్థాపన శిలాఫలకానికి కేవలం రూ. 5, 6 లక్షలు ఖర్చు పెట్టిన బాబు, పదేళ్లలో ఇంకేమీ చేయలేదు. కానీ వైఎస్ రాజశేఖర్ రెడ్డి గారు రూ. 4 వేల నుంచి రూ. 5 వేల కోట్లు ఖర్చు పెట్టి 20.8 కిలోమీటర్ల టన్నెల్స్ తవ్వించారు. ఆ తర్వాత వచ్చిన వైయస్.జగన్ రో రూ. 3 వేల కోట్లు వెచ్చించి ప్రాజెక్టును పూర్తి స్థాయికి తెచ్చారు. ఇక పోలవరం ప్రాజెక్టుకు 25 అనుమతులు సాధించి, కాలువలు తవ్వించింది వైఎస్సార్ అయితే.. దానికి 4 మోటార్లు బిగించి పట్టిసీమ అని పేరు పెట్టుకుని బాబు క్రెడిట్ తీసుకున్నారు. 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా ఉన్న చంద్రబాబు..మీ హయాంలో ఒక్క ప్రాజెక్టుకైనా కనీసం డిజైన్ చేశారా? శ్రీశైలం, నాగార్జున సాగర్ లాంటి ప్రాజెక్టులు కట్టి రాష్ట్రాన్ని అన్నపూర్ణగా మార్చిన మహానేతల పేర్లు స్మరించుకోవడానికి కూడా ఆయనకు మనసొప్పదు. శ్రీశైలం, నాగార్జున సాగర్ ఎవరో కట్టారు? గౌరవ నీలం సంజీవ రెడ్డి గారు. మన నాగార్జున సాగర్ బ్రహ్మానంద్ రెడ్డి గారి యొక్క హయంలో కంప్లీట్ అయ్యి, ఆ రెండు ప్రాజెక్టులతో తెలంగాణ ప్రాంతం గాని ఆంధ్రప్రదేశ్ గాని అన్నపూర్ణగా మారడానికి కారకులైనటువంటి వాళ్లను ఆ పేరును స్మరించడానికి నువ్వు ఇష్టపడలేదు అంటే, నువ్వు ఎంత దుర్మార్గుడవో అర్థమవుతోంది.

## దేశంలోనే ప్రభుత్వ ఆధ్వర్యంలోని తొలి ఏఐ యూనివర్సిటీ

ఒక ప్రముఖ కేంద్రంగా తీర్చిదిద్దేందుకు రంగం సిద్ధమైంది. ఈ మేరకు 6వ తరగతి నుంచే ఏఐ విద్యను ప్రవేశపెట్టాలని, అలాగే బెంగళూరులో భారతదేశపు మొట్టమొదటి ఏఐ యూనివర్సిటీని ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తుందని ఆ రాష్ట్ర డిప్యూటీ సీఎం డీకే శివకుమార్ బుధవారం ఎక్స్‌లో తెలిపారు. విద్య, పరిశోధన, డిజిటల్ మౌలిక సదుపాయాల్లో పెట్టుబడులు పెట్టడం ద్వారా రాష్ట్రం 'ఏఐ-స్థానిక కర్ణాటక'ను నిర్మించే దిశగా కృషి చేస్తుందని అన్నారు. ప్రతిపాదిత ఏఐ యూనివర్సిటీని బెంగళూరులో స్థాపిస్తామని, ఏఐ, వర్ధమాన సాంకేతికత ల్లో నైపుణ్యం కలిగిన నిపుణులను అభివృద్ధి చేయడంపై దృష్టిసారిస్తుందని తెలిపారు. విద్యాసంస్థలు, స్టార్టప్‌లు, పరిశ్రమల మధ్య పరిశోధన, ఆవిష్కరణ, సహకారానికి మద్దతు ఇవ్వడానికి ప్రభుత్వం ఒక ఏఐ హబ్‌ను కూడా ఏర్పాటు చేయాలని ఆలోచిస్తుందని వెల్లడించారుఈ ప్రణాళికలోని ముఖ్యమైన అంశాల్లో మొదటిది 6వ తరగతి నుంచే విద్యార్థులకు ఏఐ విద్యను పరిచయం చేయడం అని శివకుమార్ అన్నారు. ఏఐపై విద్యార్థులకు ప్రాథమిక అవగాహన కల్పించడం, టెక్నాలజీ రంగంలో కెరీర్ కోసం వారిని సిద్ధం చేయడమే లక్ష్యమని పేర్కొన్నారువిద్యారంగంతో పాటు రెండు హైపర్‌స్కేల్ గ్రీన్ డేటా సెంటర్లను ఏర్పాటు చేసే ప్రణాళికలను కూడా ప్రభుత్వం ప్రకటించిందని చెప్పారు.

## రోజుకు 280 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం

అమలు చేసిన ఏకైక ప్రభుత్వం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వమేనని రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పేర్కొన్నారు. గత రెండేళ్లుగా విద్యుత్ ఛార్జీలు పెంచకుండా మూడో ఏడాదిలోకి అడుగుపెట్టామని, ఐదేళ్ల పాటు విద్యుత్ ఛార్జీలు పెంచబోమన్న హామీకి కట్టుబడి ఉన్నామని చెప్పారు. రాష్ట్రంలో వాతావరణ హెచ్చుతగ్గుల కారణంగా రోజుకు సుమారు 280 మిలియన్ యూనిట్ల విద్యుత్ వినియోగం నమోదవుతున్నప్పటికీ, విద్యుత్ సరఫరాలో అంతరాయం లేకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపడుతోందన్నారు. బలమైన గాలుల కారణంగా విద్యుత్ లైన్లకు తాత్కాలిక అంతరాయాలు ఏర్పడుతున్నా, విద్యుత్ శాఖ అధికారులు వెంటనే స్పందించి సరఫరాను పునరుద్ధరిస్తున్నారని తెలిపారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులతో సమన్వయం చేసుకుంటూ సమస్యలను వేగంగా పరిష్కరిస్తున్నామని చెప్పారు.

## ముద్రగడ గారి మరణం బాధాకరం, నేటి ప్రభుత్వం నిర్ణయం అభినందనీయం

వారి ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుణ్ణి ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నాను. ప్రభుత్వం మంచి నిర్ణయం శ్రీ ముద్రగడ పద్మనాభం గారికి ఎన్డీయే ప్రభుత్వం అధికారిక లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని తీసుకున్న నిర్ణయం అభినందనీయం. ప్రజా నాయకుడిగా ఆయన చేసిన సేవలను గుర్తించి తగిన గౌరవం ఇవ్వడం స్వాగతించదగిన విషయం. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు గారికి, ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ గారికి, బీజేపీ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ పి.వి.ఎన్. మాధవ్ గారికి నా అభినందనలు తెలియజేస్తున్నాను. ప్రజా జీవితంలో విశిష్ట సేవలు అందించిన నాయకులకు రాజకీయాలకు అతీతంగా గౌరవం ఇవ్వడం ఎన్డీయే ప్రభుత్వ బాధ్యతాయుత వైఖరికి నిదర్శనం.

# అది రాష్ట్ర ద్రోహం, దేశ ద్రోహంతో సమానం

తరలించి రాయలసీమ, కృష్ణా డెల్టాకు ప్రయోజనం చేకూర్చిన పట్టిసీమ ఎత్తిపోతల పథకాన్ని ఆయన కొనియాడారు. గతంలో ఈ ప్రాజెక్టుపై వచ్చిన విమర్శలను తన ప్రసంగంలో ప్రస్తావిస్తూ వాటిని తిప్పికొట్టారు. ఈ కార్యక్రమంలో మంత్రులు నిమ్మల రామానాయుడు, అనగాని సత్యప్రసాద్, ఎంపీ కేశినేని చిన్ని, స్థానిక ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉత్తరాంధ్ర, కోస్తా, రాయలసీమ అనే భేదం లేకుండా అన్ని ప్రాంతాలను సస్యశ్యామలం చేయడమే ప్రభుత్వ ధ్యేయమని ఈ సందర్భంగా అధికారులు పేర్కొన్నారు. ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం సమీపంలో కృష్ణా-గోదావరి పవిత్ర సంగమం వేదికగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు గత ప్రభుత్వంపై నిప్పులు చెరిగారు. రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును పూర్తిగా నిర్వీర్యం చేయడం రాష్ట్ర ద్రోహం, దేశ ద్రోహంతో సమానమని తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. డాక్టర్ కేఎల్ రావు 124వ జయంతి వేళ, పట్టిసీమ నుంచి కృష్ణా డెల్టాకు నీటిని విడుదల చేసిన సందర్భంగా ఏర్పాటు చేసిన 'జలహారతి' కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. గత ఐదేళ్ల పాలనలో సాగునీటి రంగంపై నిర్లక్ష్యం చూపారంటూ గణాంకాలతో సహా ఎండగట్టారు. ఒక వ్యక్తి ప్రాధాన్యతల కోసం రాష్ట్ర ప్రజల భవిష్యత్తును, రైతాంగ ప్రయోజనాలను ఫణంగా పెట్టారని తీవ్రంగా ఆరోపించారు.

విమర్శలనే కాదు.. వారి మోసాన్ని మ్యూజియంలో పెడతా

గత ప్రభుత్వ వైఫల్యాలను ఏకరువు పెట్టిన చంద్రబాబు, వారి పాలనలో జరిగిన మోసపూరిత చర్యలను తీవ్రంగా ఖండించారు. "వెలిగొండ ప్రాజెక్టు పనులు పూర్తికాకుండానే, సొరంగంలో యంత్రం ఇరుక్కుపోయిన విషయాన్ని దాచిపెట్టి, ప్రాజెక్టును జాతికి అంకితం చేస్తున్నట్లు బోర్డు పెట్టి నాటకాలాడారు. ప్రజలను ఇంత దారుణంగా మోసం చేస్తారా? వారి మోసానికి ప్రతీక అయిన ఆ ప్రారంభోత్సవ బోర్డును మ్యూజియంలో పెట్టి, ప్రజలకు శాశ్వతంగా గుర్తుండేలా చేస్తాను" అని సంచలన వ్యాఖ్యలు చేశారు. 2019-24 మధ్య కాలంలో ప్రాజెక్టుల గేట్లకు కనీసం గ్రీజు కూడా పూయని దుస్థితి ఉండేదని, పులిచింతల, గుండ్లకమ్మ గేట్లు కొట్టుకుపోయినా పట్టించుకోలేదని విమర్శించారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు చేసేందుకు ఎవరూ ముందుకు రాని దారుణమైన పరిస్థితిని సృష్టించారని మండిపడ్డారు. తాము ఎంతో కష్టపడి పూర్తి చేసిన పట్టిసీమ ప్రాజెక్టును 'వట్టిసీమ', 'దండగ' అని ఆనాడు ప్రతిపక్షంలో ఉండి విమర్శించిన వారే, అధికారంలోకి వచ్చాక దాని విలువను గుర్తించలేకపోయారని అన్నారు. "నేను ఆ రోజు వారి విమర్శలకు భయపడి ఉంటే, ఈ పదేళ్లలో కృష్ణా డెల్టా పరిస్థితి ఏమై ఉండేదో ఒక్కసారి ఆలోచించండి. పట్టిసీమ ద్వారా గడిచిన పదేళ్లలో 450 టీఎంసీల గోదావరి జలాలను కృష్ణాకు తరలించి 13 లక్షల ఎకరాలను స్థిరీకరించాం" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

36 ప్రాజెక్టులు, 3 సంవత్సరాలు

విమర్శలకే పరిమితం కాకుండా, రాష్ట్రాన్ని జల సమృద్ధంగా మార్చేందుకు తమ ప్రభుత్వ బృహత్ ప్రణాళికను చంద్రబాబు ఆవిష్కరించారు. రాబోయే మూడేళ్లలో రాష్ట్రంలోని 36 కీలక సాగునీటి ప్రాజెక్టులను రూ.35 వేల కోట్ల వ్యయంతో పూర్తి చేస్తామని ప్రకటించారు. ఈ సందర్భంగా పలు ప్రాజెక్టుల పూర్తికి స్పష్టమైన గడువులను నిర్దేశించారు. "రాష్ట్రానికి జీవనాడి అయిన పోలవరం ప్రాజెక్టును 2027 మార్చి నాటికి పూర్తి చేసి జాతికి అంకితం చేస్తాం. ఇప్పటికే 37 సార్లు భౌతికంగా, 37 సార్లు వర్చువల్‌గా సమీక్షలు నిర్వహించాను. పునరావాసంపై ప్రత్యేక దృష్టి సారించి నిర్వాసితులకు న్యాయం చేస్తాం" అని హామీ ఇచ్చారు. తాను 1996లో శంకుస్థాపన చేసిన వెలిగొండ ప్రాజెక్టు తొలిదశను ఈ ఏడాది సెప్టెంబర్ 1న ప్రారంభిస్తామని తెలిపారు. వీటితో పాటు వంశధార-నాగావళి-గోదావరి-కృష్ణా-పెన్నా నదుల అనుసంధానం తన చిరకాల స్వప్నమని, దానిని సాకారం చేసే దిశగా అడుగులు వేస్తామని పునరుద్ఘాటించారు. గుంటూరు ఛానల్ ఆధునికీకరణ, చింతలపూడి ఎత్తిపోతల, వరికపూడిశెల వంటి అనేక ప్రాజెక్టుల పూర్తికి నిర్దిష్ట తేదీలను ప్రకటించి, ప్రభుత్వం యొక్క చిత్తశుద్ధిని చాటుకున్నారు.

మహనీయుల స్ఫూర్తితో ముందుకు

ఈ సందర్భంగా డాక్టర్ కేఎల్ రావు, సర్ ఆర్థర్ కాటన్, శివరామకృష్ణయ్య, నందమూరి తారక రామారావు వంటి మహనీయులు సాగునీటి రంగానికి చేసిన సేవలను చంద్రబాబు స్మరించుకున్నారు. వారి దూరదృష్టి వల్లే ఈరోజు రాష్ట్రం అన్నపూర్ణగా నిలిచిందన్నారు. మంచి పనులు చేసిన వారిని ప్రజలు ఎప్పటికీ గుర్తుపెట్టుకుంటారని, చెడును ఖండించాల్సిన బాధ్యత కూడా ప్రజలపై ఉందని హితవు పలికారు. తాము అధికారంలోకి వచ్చాక ధవళేశ్వరం, తుంగభద్ర బ్యారేజీల గేట్లను యుద్ధప్రాతిపదికన మార్పించామని, నిర్వహణ లోపాలను సరిదిద్దుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కేఎల్ రావు కుమారుడు విజయరావు కోరిన వైకుంఠపురం బ్యారేజీ నిర్మాణాన్ని కూడా తప్పకుండా చేపడతామని హామీ ఇచ్చారు. వాతావరణ మార్పుల నేపథ్యంలో నీటిని పొదుపుగా వాడుకోవాలని, జల సంరక్షణను ప్రతి ఒక్కరూ బాధ్యతగా తీసుకోవాలని సీఎం పిలుపునిచ్చారు. మారనుందని, ప్రపంచంలోనే అత్యంత అధునాతనమైన నగరాన్ని నిర్మిస్తున్నామని వెల్లడించారు. పరిశ్రమలకు సింగిల్ విండో ద్వారా అనుమతులు ఇస్తున్నామని, పారిశ్రామికవేత్తలకు అనేక రకాల ప్రోత్సాహకాలు అందిస్తున్నామని సీఎం చెప్పుకొచ్చారు. ప్రతి రంగానికి ప్రత్యేక పాలసీలు రూపొందించామని తెలిపారు. పాలసీలపై ఎప్పటికప్పుడు రివ్యూలు నిర్వహిస్తున్నామన్నారు. ఫ్యూచర్ సిటీకి అమెజాన్ డేటా సెంటర్ స్టెప్పింగ్ స్టోన్‌గా ఉంటుందన్నారు. ఫ్యూచర్ సిటీకి రాబోయే రోజుల్లో మరిన్ని పెట్టుబడులు రానున్నాయని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. కాగా, ఫ్యూచర్ సిటీలో 202 ఎకరాల్లో అమెజాన్ డేటా సెంటర్ నిర్మాణం జరగనుంది. 12 ఏళ్లలో రూ.60వేల కోట్లను అమెజాన్ వెచ్చించనుంది. ఈ కార్యక్రమంలో మంత్రులు శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణా రావు, వాకిటి శ్రీహరి, శాసనమండలి చీఫ్ విప్ పట్నం మహేందర్ రెడ్డి, ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు, సలహాదారు రామకృష్ణా రావు, ఉన్నతాధికారులు పాల్గొన్నారు. అమెజాన్ డేటా సెంటర్ ఏర్పాటు ఫ్యూచర్ సిటీ అభివృద్ధికి కీలక మైలురాయిగా నిలుస్తుందని, దీనివల్ల మరిన్ని పెట్టుబడులు, అంతర్జాతీయ పరిశ్రమలు రాష్ట్రానికి వచ్చే అవకాశాలు పెరుగుతాయని చెప్పారు.

## చంద్రబాబు సానుభూతిపరులు సిండికేట్‌గా ఏర్పడి రైతులను దోచుకుంటున్నారు

జగన్ తెలిపారు. చంద్రబాబు సానుభూతిపరులే సిండికేట్‌గా ఏర్పడి రైతులను దోచుకుంటున్నారని ఆరోపించారు. ఫీడ్, సీడ్ రేట్లు చంద్రబాబు మనుషులే ఫైనల్ చేస్తారని, చంద్రబాబు సిండికేట్ రాష్ట్రాన్ని నడిపిస్తోందని ఎద్దేవా చేశారు. ఫీడ్ రేట్లు కేజీకి రూ.14 నుంచి 16కి ఎడాపెడా పెంచేశారని, ముష్టి వేసినట్టు కేజీకి రూ.2 తగ్గిస్తే సరిపోతుందా అని ప్రశ్నించారు. రేట్లు పెంచితే పెంచేస్తారని... రేట్లు తగ్గితే తగ్గించరా అని మండిపడ్డారు. వైసీపీ హయాంలో ఆక్వా రైతుల కోసం 'అప్సడా' ఏర్పాటు చేశామని... సీడ్, ఫీడ్, మార్కెటింగ్‌లో సమస్యలు వస్తే పరిష్కరించామని గుర్తు చేశారు. చంద్రబాబు వచ్చాక 'అప్సడా'ను నిర్వీర్యం చేశారని విమర్శించారు. రొయ్యలకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ఆదుకున్నామని, రొయ్యలకు మద్దతు ధర తగ్గకుండా మానిటర్ చేశామని తెలిపారు. రైతుకు గిట్టుబాటు ధర తగ్గకూడదని చట్టం చేశామన్నారు. ఈరోజు కేజీ కౌంట్ రూ.230లు దాటని పరిస్థితి ఉందని చెప్పారు. ఆక్వా రైతులకు తాము 1.50కే యూనిట్ విద్యుత్ అందించామని, ఐదేళ్లలో సబ్సిడీ కింద రూ.3,306 కోట్లు చెల్లించామని గుర్తు చేశారు. చంద్రబాబు ఎగ్గొట్టిన రూ.401 కోట్ల సబ్సిడీ బకాయిలు చెల్లించామన్నారు. చంద్రబాబు ప్రతి అడుగు మోసమని విమర్శించారు. ఆక్వా రైతులకు ఇచ్చిన హామీలు నెరవేర్చారా? అని ప్రశ్నించారు.

మాజీ మంత్రి, కాపు ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం భౌతిక కాయానికి వైసీపీ అధినేత జగన్ నివాళులర్పించారు. ముద్రగడ కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పిన జగన్, కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ముద్రగడ పార్థివ దేహానికి రాజకీయ ప్రముఖులు, ప్రజలు, అభిమానులు భారీ సంఖ్యలో తరలివచ్చి నివాళులర్పిస్తున్నారు. కాసేపటి క్రితం ముద్రగడ అంత్యక్రియలు ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ముద్రగడ పాడెను జగన్, వైసీపీ కీలక నేత బొత్స సత్యనారాయణ మోశారు.

కూటమి పాలనలో రైతాంగం తీవ్ర అవస్థలు పడుతోందని.. ఒక్క పంటకు గిట్టుబాటు ధర లేదని వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం భీమవరంలో ఆక్వా రైతులతో ముఖాముఖి కార్యక్రమం సందర్భంగా ఆయన చంద్రబాబు ప్రభుత్వంపై ధ్వజమెత్తారు. అక్వా రంగం సమస్యల సుడిగుండంలో కూరుకుపోయింది. అ?క్వా రైతులు దీనావస్థలో ఉన్నారు. ధరల పెరుగుదల హేతుబద్ధంగా ఉండాలి. ఇష్టానుసారం ఫీడ్ ధరలు పెంచుకుంటూ పోతున్నారు. దున్నపోతు మీద వర్షం పడినట్లుగా ఉంది చంద్రబాబు ప్రభుత్వం తీరు అని జగన్ మండిపడ్డారు. చంద్రబాబు అధికారంలోకి వస్తే సిండికేట్‌లకు పండగే పండగ.. రైతన్నలకు కన్నీరే. ఇప్పుడు అదే జరుగుతోంది. రాష్ట్రంలో చంద్రబాబు సానుభూతిపరులే సిండికేట్‌గా ఏర్పడ్డారు. ఫీడ్, సీడ్ రేట్లు చంద్రబాబు మనుషులే ఫైనల్ చేస్తారు. చంద్రబాబు సిండికేట్ రాష్ట్రాన్ని నడిపిస్తోంది. ఆ సిండికేట్ చేతుల్లో రైతులు నలిగిపోతున్నారు అని జగన్ ఆవేదన వ్యక్తం చేశారు. అక్వా రంగంలో ఐదు లక్షల మందికి ఉపాధి కల్పిస్తోంది. అందుకే మా ప్రభుత్వంలో రెగ్యులేటరీ బోర్ (అప్సడా) ఏర్పాటు చేశాం. సీడ్, ఫీడ్ మార్కెటింగ్‌లో సమస్యలు వస్తే పరిష్కరించాం. అక్వా రైతులకు యూనిట్‌కు రూ.1.50కే విద్యుత్ అందించాం. రొయ్యలకు గిట్టుబాటు ధర కల్పించి ఆదుకున్నాం. మద్దతు ధర తగ్గకుండా మానిటర్ చేశాం. ఐదేళ్లలో సబ్సిడీ కింద రూ.3,306 కోట్లు చెల్లించాం. ఇందులో చంద్రబాబు ఎగ్గొట్టిన రూ.401 కోట్ల బకాయిల్ని మేమే చెల్లించాం. ఫీడ్‌రేట్లు, ధరల విషయంలో ఎప్పటికప్పుడు మానిటర్ చేశాం. 35 అక్వా ప్రాంతాల్లో ఇంటిగ్రేటెడ్ ల్యాబ్‌లు పెట్టాం. ఆర్బీకేల పరిధిలో ఫిషరీస్ అసిస్టెంట్‌లను నియమించాం. మా హయాంలో అక్వా ఎగుమతుల విలువ రూ.20 వేల కోట్లు. బెస్ట్ మెరైన్ స్టేట్ అవార్డు కూడా అందుకున్నాం అని జగన్ గుర్తు చేశారు. కానీ, చంద్రబాబు మేం తెచ్చిన చట్టాన్ని నిర్వీర్యం చేశారు. ఇప్పుడు ఏపీలో అక్వా రైతులు పరిస్థితి దయనీయంగా మారింది. ఈ రోజు కేజీ రొయ్య కౌంట్ రూ.230 దాటని పరిస్థితి. నాలుగు నెలల్లో ఫీడ్‌పై కేజీకి 14-16 రూపాయలు ఎడా పెడా పెంచేశారు. ఏకపక్షంగా ధరలు పెంచొద్దని అనేకసార్లు చెప్పాం. ఇష్టానుసారం ఫీడ్ ధరలు పెంచుకుంటూ వచ్చారు. రేట్లు పెంచితే పెంచారు.. తగ్గినప్పుడు తగ్గించరా?. ముష్టి వేసినట్లు రూ.2 లు తగ్గిస్తే సరిపోతుందా?. చంద్రబాబు తీరు వంద కొరడా దెబ్బలు కాదు.. 98 కొరడా దెబ్బలే అన్నట్లు ఉంది అని వైఎస్ జగన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోనీ.. చంద్రబాబు అక్వా రైతులకు ఇచ్చిన హామీలను నెరవేర్చారా?. చంద్రబాబు ప్రతీ అడుగు మోసం.. మోసం. నరసాపురంలో మేం తెచ్చిన ఫిషరీస్ వర్సిటీని నిలిపివేశారు.

## "ఈ దుష్ట ప్రభుత్వ లాంఛనాలు వద్దని ముద్రగడ ఎప్పుడో చెప్పారు.

గార్డ్ ఆఫ్ హానర్ ఏర్పాటు చేసింది. ప్రభుత్వ లాంఛనాలు అవసరం లేదంటూ ముద్రగడ అభిమానులు ఆందోళనకు దిగారు. పోలీసులు గోబ్యాక్ అంటూ ముద్రగడ అభిమానులు నినాదాలు చేశారు. వైఎస్సార్‌సీపీ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ.. ముద్రగడలేని లోటును ఎవరూ పూడ్చలేరన్నారు. "ఈ దుష్ట ప్రభుత్వ లాంఛనాలు వద్దని ముద్రగడ ఎప్పుడో చెప్పారు. అధికార లాంఛనాలు వద్దన్నా పోలీసులు తుపాకులతో వచ్చారు. ముద్రగడ చనిపోయినా చంద్రబాబు కక్ష సాధిస్తూనే ఉన్నారంటూ అంబటి మండిపడ్డారు. అమరావతి రాజధానిని రావణకాష్టం చేస్తారా అని మాజీ మంత్రి అంబటి రాంబాబు ప్రశ్నించారు. రాజధాని భూముల సేకరణలో జరుగుతున్న పరిణామాలపై ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ల్యాండ్ పూలింగ్‌పై నిలదీసిన మహిళా రైతులను పోలీసులతో తోయించేశారని అంబటి ఆరోపించారు. ఏడాది తిరిగితే పూలింగ్ కు భూములిచ్చిన రైతులు సైతం బయటకు వచ్చేస్తారని జోస్యం చెప్పారు. అమరావతి రైతుల భూములను పోలీసులతో బలవంతంగా ఖాళీ చేయించారని అంబటి మండిపడ్డారు. పూలింగ్‌కు భూములు ఇవ్వని రైతులను ప్రభుత్వం అణిచివేస్తోందని ధ్వజమెత్తారు. సీఎం రమేశ్ ఎకరా రూ.5 కోట్ల చొప్పున భూమిని కొనుగోలు చేశారని ఆరోపించారు. రైతులకు మాత్రం అందులో సగం కూడా ఇవ్వలేదని అంబటి రాంబాబు వ్యాఖ్యానించారు. కాంట్రాక్టర్లకు కోట్లకు కోట్లు ధారబోస్తున్నారని ఆరోపించారు. రైతులకు మాత్రం తీవ్రమైన అన్యాయం చేస్తున్నాని అంబటి రాంబాబు ఆందోళన వ్యక్తం చేశారు. పూలింగ్ కు భూములివ్వని రైతులపై ప్రభుత్వం కక్షసాధింపు చర్యలు చేపడుతోందన్నారు. రైతులపై కుట్ర ఏంటని ప్రశ్నించారు. రైతులపై బుల్డోజర్లు, పోలీసులను ప్రయోగించి పూలింగ్‌కు భూములు తీసుకుంటున్నారని అంబటి ఆరోపించారు. సమావేశంలో అత్యంత ప్రతిష్టాత్మకమైన 'ఇండియా సెమీకండక్టర్ మిషన్ 2.0' **(ISM 2.0)** కింద రూ.1.27 లక్షల కోట్ల బడ్జెట్ ప్రతిపాదనకు ఆమోదముద్ర వేశారు. ఈ భారీ ప్రాజెక్టు ద్వారా దేశంలోకి దాదాపు రూ.4 లక్షల కోట్ల విలువైన పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు, సుమారు రూ.2 లక్షల కోట్ల విలువైన సెమీకండక్టర్ల స్వదేశీ ఉత్పత్తిని సాధించడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు కేంద్ర ఐటీ, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడించారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలో బుధవారం సమావేశమైన కేంద్ర క్యాబినెట్ కీలక నిర్ణయాలు తీసుకుంది. యూరియా నేషనల్ ఇనవెస్ట్‌మెంట్ పాలసీకి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. సెమీకాన్ 2.0 కోసం 1,27,500 కోట్ల రూపాయల కేటాయింపులకు క్యాబినెట్ ఆమోదముద్ర వేసింది. వరుణ నది వెంట 6/4 లైన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 10,998 కోట్ల రూపాయలు కేటాయింపుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. గంగానది వెంట ఆరులేన్ల ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి 14,448 కోట్ల రూపాయలు కేటాయించింది.

## తెలంగాణలో పోక్సో చట్టం సమర్థవంతంగా అమలు చేయండి


తరపున తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డికి ఆయన లేఖ రాశారు. పోక్సో కేసుల దర్యాప్తు, బాధితుల రక్షణకు సంబంధించిన పలు అంశాలపై ఆ లేఖలో ఏపీ డిప్యూటీ సీఎం ప్రత్యేక సూచనలు చేశారు. అలాగే ఈ కేసుల దర్యాప్తు 60 నుంచి 90 రోజుల్లో పూర్తి చేయాలని విజ్ఞప్తి చేశారు. బాధితులకు పూర్తి రక్షణ కల్పించే వ్యవస్థ ఏర్పాటు చేయాలని ఆ లేఖలో ఏపీ డిప్యూటీ సీఎం స్పష్టం చేశారు. ఈ కేసుల్లో బెయిల్‌ను గట్టిగా వ్యతిరేకించాలని పేర్కొన్నారు. బాధితులను బెదిరించే నిందితులపై కఠిన నిఘా అవసరమని అభిప్రాయపడ్డారు. బాధితులకు వైద్య పరీక్షలు 24 గంటల్లో పూర్తి చేయాలని ప్రతిపాదించారు. ఫోరెన్సిక్, డీఎన్ఏ ఆధారాలను త్వరితగతిన సేకరించాలని సూచించారు. ప్రతి జిల్లాలో ప్రత్యేక పోక్సో మానిటరింగ్ సెల్ ఏర్పాటు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని పవన్ కళ్యాణ్ కోరారు. పోక్సో కేసులపై జిల్లా, రాష్ట్ర స్థాయిలో నెల వారీ సమీక్షలు నిర్వహించాలని అన్నారు. ఈ కేసుల్లో ఆలస్యం చేసిన అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. పాఠశాలలు, హాస్టళ్లు, ప్రార్థనా స్థలాల్లో తప్పనిసరి రిపోర్టింగ్ విధానం ఉండాలని ఈ లేఖలో తెలంగాణ సీఎం రేవంత్‌ను ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కోరారు. పోక్సో చట్టాన్ని మరింత పటిష్టంగా అమలు చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కోరారు. ఈ మేరకు లేఖ రాసిన ఆయన పోక్సో కేసులకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. చిన్నారుల భద్రత రాజ్యాంగ బాధ్యత అని చెప్పిన పవన్.. ఆర్టికల్ 21, 39 ప్రకారం పిల్లల హక్కులను కాపాడాలని చెప్పారు. పోక్సో కేసుల్లో తక్షణ ఎఫ్ఐఆర్ నమోదు చేయాలని సూచించారు. ప్రాథమిక విచారణతో సంబంధం లేకుండా కేసు నమోదు చేయాలని పవన్ కళ్యాణ్ లేఖలో పేర్కొన్నారు. కాగా షాబాద్‌లో జరిగిన ఆరు హత్యల ఉద్దేశించి ఈ లేఖ రాసినట్లు తెలుస్తోంది. ఏపీ సీఎస్‌తో పాటు డీజీపీకి కూడా పవన్ కళ్యాణ్ లేఖ రాశారు. అయితే రేవంత్ రెడ్డికి రాసిన లేఖలో రాజకీయ కోణం కంటే పరిపాలనా పరమైన సూచనలు చేయడంతో ప్రస్తుతం పవన్ కళ్యాణ్ రాసిన లేఖ చర్చనీయాంశంగా మారింది. తెలంగాణ రాష్ట్రం షాబాద్‌లో చోటుచేసుకున్న ఘోర సామూహిక హత్యల ఘటనపై ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆయన బుధవారం ఒక లేఖ రాశారు. పోక్సో చట్టాన్ని మరింత పకడ్బందీగా అమలు చేయాలని, బాధితులకు పూర్తిస్థాయి భద్రత కల్పించేలా కఠిన చర్యలు చేపట్టాలని ఆ లేఖలో విజ్ఞప్తి చేశారు. షాబాద్‌లో జరిగిన ఈ దారుణ ఉదంతాన్ని పవన్ కళ్యాణ్ తన లేఖలో ప్రధానంగా ప్రస్తావించారు. పోక్సో కేసులో నిందితుడిగా ఉన్న రాజ్‌కుమార్, 16 ఏళ్ల బాధితురాలితో పాటు ఆమె తల్లి, నానమ్మను పొట్టనబెట్టుకున్నాడు. ఆ తర్వాత తనతో గొడవపడుతుందని భార్య, ఇద్దరు పిల్లలను చంపేసి, ఆపై తాను కూడా ఆత్మహత్యకు పాల్పడ్డాడు.

## "ఔషధ మొక్కల స్థిరమైన సాగు, ఆర్థిక వృద్ధి, మార్కెటింగ్ మౌలిక సదుపాయాలు"

ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ ఆయుష్ (ఆయుర్వేదం, యోగా, యునాని, సిద్ధ, నేచురోపతి, హోమియోపతి) విభాగం పరిధిలో భారీ అంచనా వ్యయంతో వైద్య మౌలిక సదుపాయాల అభివృద్ధి ప్రాజెక్టులను వేగవంతం చేస్తున్నామని వెల్లడించారు. కేవలం రోగం వచ్చిన తర్వాత చికిత్స అందించే 'రియాక్టివ్--క్యూరేటివ్' విధానం నుంచి, రోగాలను ముందుగానే గుర్తించి నివారించే 'ప్రెడిక్టివ్--ప్రివెంటివ్--వెల్‌నెస్ సెంట్రిక్' ఆరోగ్య విధానం వైపు ప్రభుత్వం అడుగులు వేస్తోందని తెలిపారు. ఈ క్రమంలో ప్రాచీన ఆయుష్ వైద్య సేవల విస్తరణలో భాగంగా రూ. 280 కోట్లతో నాలుగు కొత్త ఆయుష్ మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. ధర్మవరం, పిఠాపురంలలో ఆయుర్వేద వైద్య కళాశాలలు, ప్రొద్దుటూరులో యునాని కళాశాలలు రాబోతున్నాయని చెప్పారు. ఒక్కో కళాశాలకు రూ. 70 కోట్లు వ్యయం చేస్తామని చెప్పారు. ఇప్పటికే విశాఖపట్నంలో నేచురోపతి మెడికల్ కళాశాల నిర్మాణ పనులు (మొత్తం రూ. 280 కోట్లు ) పూర్తికావొచ్చాయని తెలిపారు. అదేవిధంగా తిరుపతి, గిద్దలూరు, నందిగామ, తెనాలి, టెక్కలి, రంపచోడవరంలలో ఇంటిగ్రేటెడ్ ఆయుష్ ఆస్పత్రుల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈ ఇంటిగ్రేటెడ్ ఆసుపత్రులకు ఒక్కో దానికి రూ. 90 కోట్లు వెచ్చిస్తామన్నారు. రాష్ట్రవ్యాప్తంగా రూ. 44 కోట్లతో తలపెట్టిన1,500కు పైగా ఆయుష్ డిస్పెన్సరీల ఆధునికీకరణ పనులు చివరి దశకు చేరుకున్నాయన్నారు. త్వరలో కేంద్ర ఆయుష్ శాఖ మంత్రి రాష్ట్ర పర్యటనకు రానున్నారని, ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు, శ్రీ ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సమక్షంలో అభివృద్ధి పనులు ప్రారంభిస్తామన్నారు. మరోవైపు ప్రభుత్వ ఆరోగ్య సంస్కరణల ఫలితంగా ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఓపీ సేవలు సుమారు 20 శాతం పెరిగాయన్నారు. గుంటూరు ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో 255 ఓపెన్ హార్ట్ శస్త్రచికిత్సలు విజయవంతంగా నిర్వహించడం ప్రభుత్వ వైద్య సామర్థ్యానికి నిదర్శనమన్నారు. ప్రభుత్వ కృషి కారణంగా ప్రభుత్వ వైద్య కళాశాలల్లో ఎంబిబియస్ సీట్లు భారీగా పెరుగుతున్నాయని చెప్పారు. ఆయుర్వేదం, యునాని, హోమియోపతి, నేచురోపతి వంటి భారతీయ వైద్య విధానాలపట్ల ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు ఔషధ మొక్కల పెంపకం ద్వారా రైతుల అభ్యున్నతి కోసం కూటమి ప్రభుత్వం కృషి చేస్తోందని మంత్రి చెప్పారు. మునగ, అలోవెరా వంటి మొక్కలకు ప్రపంచ వ్యాప్తంగా మంచి డిమాండ్ ఉందని చెప్పారు. రైతు ఉత్పత్తుల్ని విలువ ఆధారిత ఔషధ మొక్కల ద్వారా డిమాండ్ పెరిగేలా కూటమి ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. అశ్వగంధ, మునగాకు, ఉసిరి వంటి ఔషధ మొక్కలకు అంతర్జాతీయంగా పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని, రైతులు, విద్యార్థులు ఈ రంగంలో ఉన్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. వ్యవసాయ, వైద్య శాఖలు సమన్వయంతో పనిచేసి ఔషధ మొక్కల సాగును మరింత ప్రోత్సహిస్తాయని తెలిపారు. వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కార్యదర్శి జి.వీరపాండియన్ మాట్లాడుతూ ఇటీవల తాను హిమాలయాల పర్యటనకు వెళ్ళినప్పుడు అక్కడ వేల సంవత్సరాల చరిత్ర గల దేవదారు మరియు ఇతర అద్భుతమైన ఔషధ మొక్కల్ని డిపార్ట్‌మెంట్ వారు ఎలా సంరక్షిస్తున్నారో స్వయంగా చూశానన్నారు. సాంప్రదాయ వైద్యం గురించి మనం ఎంత గొప్పగా చెప్పుకున్నా, దాన్ని ప్రజలు భయం లేకుండా వాడాలంటే ప్రభుత్వ డ్రగ్ కంట్రోల్ నిబంధనల ప్రకారం శాస్త్రీయ ప్రమాణాలు, సర్టిఫికేషన్ అవసరమన్నారు.

# ప్యాపిలి మండల బిజెపి అధ్యక్షుడిగా

## కే.బి. దామోదర్ నాయుడు.



**ప్యాపిలి జూలై 15 (సీమ కిరణం న్యూస్) :** మండల పరిధిలోని చంద్రపల్లి గ్రామానికి చెందిన కే. బి. దామోదర్ నాయుడు భారతీయ జనతా పార్టీ ప్యాపిలి మండల అధ్యక్షుడి గా మూడవసారి ఏకగ్రీవంగా ఎన్నిక అయ్యారు.నంద్యాల బిజెపి జిల్లా అధ్యక్షులు అభి రుచి మధు ఆదేశాల మేరకు బుధవారం నంద్యాల పట్టణం లోని బిజెపి కార్యాలయం నందు ఏర్పాటు చేసిన బిజెపి కార్యకర్తల సమావేశం లో కే. బి. దామోదర్ నాయుడు ని మూడవ సారి ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం దామోదర్ నాయుడు మాట్లాడుతు మండలం లోని గ్రామాలలో నిత్యం పర్యటిస్తూ అధికార, ప్రతిపక్షపార్టీలకు దిటుగా బిజెపి పార్టీ ని ఉన్నత స్థాయికి తీసుకెళ్తానని అలాగే తనను నమ్మి పార్టీ మరోసారి మండల అధ్యక్ష పదవి ఇచ్చినందుకు వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండ, పార్టీని బలోపేతం చేయడం తో పాటు, కార్యకర్తలకు అండగా ఉంటు,పార్టీలో కీలకంగా వ్యవహారిస్తామన్నారు.అంతే కాకుండ 2029 కి మండలం లోని ప్రతి గ్రామం లో భారతీయ జనతా పార్టీ జండా ఎగురు వేస్తామన్నారు.ఈ ఎన్నిక పట్ల పలువురు బిజెపి నాయకులు హార్షం వ్యక్తం చేశారు.

# రైతులు తప్పనిసరిగా పంట బీమా నమోదు చేసుకోవాలి

## ఏవో రాజేష్



**ప్యాపిలి జులై 15 (సీమ కిరణం న్యూస్)** : క్రాప్ లోన్ తీసుకున్న రైతులు తప్పనిసరిగా మీసేవ కేంద్రాలకు వెళ్లి పంట బీమా (ఇన్సూరెన్స్) నమోదు చేసుకోవాలని వ్యవసాయ అధికారి రాజేష్ తెలిపారు. పంట నష్టాల సమయంలో రైతులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు ఈ బీమా ఎంతో ఉపయోగపడుతుందని ఆయన పేర్కొన్నారు. రైతులు అవసరమైన పత్రాలతో సమీపంలోని మీసేవ కేంద్రాల్లో బీమా నమోదు చేసుకోవాలని సూచించారు. పంట బీమా నమోదు చేసుకునేందుకు చివరి తేదీ 2026 జూలై 30 అని, గడువు ముగిసిన తర్వాత అవకాశం ఉండకపోవచ్చని తెలిపారు. అర్హత ఉన్న ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏవో రాజేష్ కోరారు.

# కస్తూరిబా పాఠశాలలో అవగాహన కార్యక్రమం



**ప్యాపిలి, జూలై 15 (సీమ కిరణం న్యూస్):** ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళా కానిస్టేబుల్ హేమలత విద్యార్థినులకు పలు అంశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మహిళల భద్రత, చట్టాలపై అవగాహన, ఆన్‌లైన్ మోసాల పట్ల అప్రమత్తత వంటి అంశాలను వివరించారు. ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, హోంగార్డ్ రమేష్, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# ఘనంగా టిడిపి పట్టణ అధ్యక్షుడు జన్మదిన వేడుకలు





**ప్యాపిలి, జూలై 15 (సీమ కిరణం న్యూస్) :** తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు కొంగన పల్లె మధు జన్మదిన వేడుకలను బుధవారం పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ పార్టీ కార్యాలయ ఆవరణలో కేక్ కట్ చేసి మధుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పార్టీ నాయకులు మాట్లాడుతూ, కొంగనపల్లె మధు పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తూ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని కొనియాడారు. ప్రజాసేవే లక్ష్యంగా ముందుకు సాగుతూ పార్టీ బలోపేతానికి విశేష కృషి చేస్తున్నారని ప్రశంసించారు. ఈ సందర్భంగా మధు మాట్లాడుతూ, తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతం కోసం మరింత బాధ్యతతో పనిచేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొని కొంగన పల్లె మధుకు శుభాకాంక్షలు తెలిపారు.

# సాంజో స్కూల్ విద్యార్థి సుజన్ గ్రేస్ కి గిన్నిస్ వరల్డ్ బుక్ లో చోటు



**డోన్ టౌన్, జూలై 16,(సీమ కిరణం న్యూస్):** హైదరాబాద్ గచ్చిబౌలిలోని విక్టరీ ఆడిటోరియం ప్రాంగణంలో ఫిబ్రవరి రెండవ తేదీన గిన్నిస్ వరల్డ్ రికార్డ్ ప్రతినిధుల సమక్షంలో 2000 మందితో కీబోర్డ్ వాయిద్య బృందం పోటీ జరిగింది ఇందులో దేశంలోని 10 రాష్ట్రాల నుండి అలాగే 22 దేశాల నుండి వాయిద్య కారులు 2000 మంది పాల్గొన్నారు. వీరందరూ నిర్విరామంగా గంట పాటు కీబోర్డ్ మీద పాశ్చాత్య సంగీతం వాయించగా అందులో 777మంది మాత్రమే గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ కు ఎంపిక అయ్యారు. ఇందులో డోన్ పట్టణంలోని సాంజో స్కూల్లో ఆరవ తరగతి చదువుతున్న కొండెపోగు సుజన్ గ్రేస్ గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ లో విజేతగా నిలిచి తన సత్తాను చాటింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రధానోపాధ్యాయురాలు నిర్మల గ్రేస్ గిన్నిస్ ప్రశంసా పత్రం మరియు మెడల్ తో సత్కరించారు.

# బళ్లారి చౌరస్తా దోపిడీ కేసు ఛేదన



ఇద్దరు దోపిడీ దొంగల అరెస్టు.. చోరీ సొత్తు స్వాధీనం

**కర్నూలు క్రైమ్, జూలై 15, (సీమకిరణం న్యూస్):** నగరంలోని బళ్లారి చౌరస్తా వద్ద అర్ధరాత్రి సమయంలో జరిగిన దోపిడీ కేసును కర్నూలు పోలీసులు అత్యంత వేగంగా ఛేదించారు. ఈ ఘాతుకానికి పాల్పడిన ఇద్దరు నిందితులను అరెస్ట్ చేసి, వారి నుంచి చోరీ సొత్తును స్వాధీనం చేసుకున్నారు. ఘటన వివరాల్లోకి వెళ్తే..నంద్యాల జిల్లా ఆత్మకూరుకు చెందిన షఫీ ఈ నెల 13న హైదరాబాద్ నుండి కర్నూలుకు చేరుకున్నాడు. సొంతూరికి వెళ్లేందుకు బళ్లారి చౌరస్తా వద్ద అర్ధరాత్రి సమయంలో వాహనం కోసం వేచి చూస్తుండగా, మద్యం మత్తులో ఉన్న ఇద్దరు యువకులు అతని వద్దకు వచ్చారు. డబ్బులు ఇవ్వాలంటూ షఫీని బెదిరించగా, అతను నిరాకరించాడు. దీంతో ఆగ్రహానికి గురైన ఆ యువకులు షఫీపై దాడి చేసి గాయపరిచారు. అనంతరం అతని వద్ద ఉన్న సెల్‌ఫోన్ ఛార్జర్, మనీ పర్స్‌లోని నగదును లాక్కొని అక్కడి నుంచి పరారయ్యారు. రంగంలోకి దిగిన ప్రత్యేక బృందం.. బాధితుడి ఫిర్యాదు మేరకు కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ (ఐపీఎస్) ఆదేశాలతో పోలీసులు దర్యాప్తు ప్రారంభించారు. ఘటనా స్థలంలోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలించిన పోలీసులు, నిందితులను బాలాజీ నగర్‌కు చెందిన మణికుమార్, అరుణ్ కుమార్‌లుగా గుర్తించారు. ఎస్ఐ చంద్రశేఖర్ ఆధ్వర్యంలో పోలీసు సిబ్బంది సుబ్బరాయుడు, మురళిలతో కూడిన ప్రత్యేక బృందం గాలింపు చర్యలు చేపట్టి, చెన్నమ్మ సర్కిల్ వద్ద నిందితులను అదుపులోకి తీసుకున్నారు. వారి వద్ద నుంచి అపహరించిన సొత్తును రికవరీ చేసి, నిందితులను న్యాయస్థానం ముందు హాజరుపరిచి రిమాండ్‌కు తరలించారు. పాత నేరస్థులుగా గుర్తింపు.. పోలీసుల ప్రాథమిక విచారణలో నిందితులిద్దరికీ పాత నేర చరిత్ర ఉన్నట్లు తేలింది. మణికుమార్‌పై గతంలో రెండు, అరుణ్ కుమార్‌పై ఐదు కేసులు నమోదై ఉన్నాయని పోలీసులు తెలిపారు. వీరిద్దరూ గతంలో పలు ఇళ్ల దొంగతనాలు, మోటార్‌సైకిల్ చోరీలకు పాల్పడినట్లు వెల్లడించారు.

**డయల్ 112కు సమాచారం ఇవ్వండి :**

పోలీసులు ప్రజలు తమ పరిసరాల్లో ఎలాంటి నేరాలు జరిగినా, అనుమానాస్పద వ్యక్తులు సంచరిస్తున్నా లేదా అత్యవసర పరిస్థితులు ఎదురైనా వెంటనే 'డయల్ 112' కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కర్నూలు జిల్లా పోలీసులు విజ్ఞప్తి చేశారు.

# పంటల బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

## బ్యాంకు రుణ రైతులు జూలై 31లోగా నమోదు చేసుకోవాలి

**వెల్దుర్తి, జూలై 15 , (సీమకిరణం న్యూస్):** వెల్దుర్తి మండలంలోని చెరుకులపాడు, వెల్దుర్తి గ్రామాల్లో బుధవారం "పొలం పిలుస్తోంది" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులకు పంటల బీమా పథకాలపై అవగాహన కల్పిస్తూ, అర్హులైన ప్రతి రైతు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచించారు. వాతావరణ ఆధారిత పంటల బీమా పథకంలో బ్యాంకుల ద్వారా పంట రుణం పొందని రైతులు (నాన్-లోనీ ఫార్మర్స్) సీఎస్‌సీ/మీ సేవా కేంద్రాల ద్వారా నమోదు చేసుకునేందుకు జూలై 15తో గడువు ముగిసిందని తెలిపారు. అయితే, బ్యాంకుల ద్వారా పంట రుణం పొందిన రైతులు (లోనీ ఫార్మర్స్) జూలై 31 వరకు తమ రుణం పొందిన బ్యాంకుల్లో వాతావరణ ఆధారిత పంటల బీమా పథకంలో నమోదు చేసుకునే అవకాశం ఉందని వెల్లడించారు. అదేవిధంగా, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన (PMFBY) కింద కంది, ఆముదం, సజ్జ, కొర్ర, ఉల్లి, మిరప పంటలు సాగు చేస్తున్న రైతులు జూలై 31లోగా





సంబంధిత బ్యాంకులు లేదా సీఎస్‌సీ/మీ సేవా కేంద్రాల ద్వారా బీమా నమోదు చేసుకోవచ్చని వివరించారు. ఈ సందర్భంగా వెల్దుర్తి మండలంలోని ఏపీజీబీ, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, యూనియన్ బ్యాంక్, సహకార సంఘం (సొసైటీ), అలాగే రామళ్లకోటలోని కెనరా బ్యాంకు మేనేజర్లను కలిసి, బ్యాంకుల ద్వారా పంట రుణం పొందిన ప్రతి అర్హ రైతుకు వాతావరణ ఆధారిత పంటల బీమా, ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన పథకాలు వర్తించేలా అవసరమైన చర్యలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులు కోరారు.

# ఆర్టీసీ బస్టాండ్‌లో టీ స్టాల్ యజమానిపై దాడి

## వేడి టీ పాత్రతో దాడి చేసిన ముగ్గురు అరెస్టు

**కర్నూలు క్రైమ్, జూలై 15, (సీమకిరణం న్యూస్) :** కర్నూలు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్‌లో టీ స్టాల్ నిర్వహిస్తున్న వ్యక్తిపై వేడి టీ పాత్రతో దాడి చేసిన ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసుల వివరాల ప్రకారం.. గోరంట్ల గ్రామానికి చెందిన నాగరాజు కర్నూలు ఏపీఎస్ఆర్టీసీ బస్టాండ్ కాంప్లెక్స్‌లో టీ స్టాల్ నిర్వహిస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఈ నెల 13వ తేదీ అర్ధరాత్రి సమయంలో కర్నూలు ఇందిరానగర్‌కు చెందిన ఉదయ్ కుమార్, వినోద్, నవీన్ టీ స్టాల్‌కు వచ్చి టీ, సిగరెట్లు ఇవ్వాలని కోరారు. సిగరెట్ల ధర విషయంలో టీ స్టాల్ యజమాని నాగరాజు, నిందితుల మధ్య వాగ్వాదం చోటుచేసుకుని ఘర్షణకు దారితీసింది. ఈ



క్రమంలో నిందితులు మరుగుతున్న వేడి టీ ఉన్న పాత్రను నాగరాజుపైకి విసరడంతో అతని ఛాతి భాగంలో తీవ్ర కాలిన గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే బాధితుడిని ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్ ఆదేశాల మేరకు దర్యాప్తు చేపట్టిన పోలీసులు నిందితులు ఉదయ్ కుమార్, వినోద్, నవీన్‌లను అరెస్టు చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, న్యాయమూర్తి వారికి రిమాండ్ విధించినట్లు తెలిపారు. చిన్నచిన్న విషయాలకు గొడవలకు దిగకుండా సంయమనంతో వ్యవహరించాలని, ఎక్కడైనా నేరాలు, గొడవలు, అనుమానాస్పద వ్యక్తులు లేదా అత్యవసర పరిస్థితులు కనిపించిన వెంటనే డయల్-112కు సమాచారం అందించి పోలీసులకు సహకరించాలని కర్నూలు పోలీసులు ప్రజలకు సూచించారు

# డోన్ లో కాపు ఉద్యమ నేత ముద్రగడకు ఘన నివాళి





**డోన్ టౌన్, జూలై 15,(సీమ కిరణం న్యూస్):** డోన్ లో కాపు ఉద్యమానికి జీవితాంతం అంకితభావంతో సేవలందించిన మాజీ మంత్రి, ఉద్యమ నేత ముద్రగడ పద్మనాభం మృతి కాపు సమాజానికి తీరని లోటని డోన్ బలిజ సంఘం నాయకులు పేర్కొన్నారు. గురువారం పట్టణంలోని శ్రీకృష్ణదేవరాయ సర్కిల్‌లో గల కాపు భవన్‌లో బలిజ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంతాప సభలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బలిజ సంఘం నాయకులు పటేల్, కురుకుంద హరి, ఆలా సాయి మాట్లాడుతూ, కాపు హక్కుల సాధన కోసం దశాబ్దాల పాటు ముద్రగడ పద్మనాభం అలుపెరగని పోరాటం చేశారని కొనియాడారు. ఎన్నో అవాంతరాలు ఎదురైనా కాపు సమాజాన్ని ఏకతాటిపైకి తీసుకువచ్చి ఐక్యతను చాటిచెప్పిన గొప్ప నాయకుడిగా ఆయన నిలిచిపోతారని అన్నారు. ముద్రగడ ఆశయాలను ముందుకు తీసుకెళ్లడం ద్వారా ఆయనకు నిజమైన నివాళి అర్పించిన వారమవుతామని, ప్రతి ఒక్కరూ ఆ దిశగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్త రమణ, గండికోట రామసుబ్బయ్య, కురుకుంద శేఖర్, సుదర్శన్, బుక్ స్టాల్ మల్లి, కేంచే రామకృష్ణ, సోమా నాగిరెడ్డి, కేంచే ప్రవీణ్ తదితరులు పాల్గొని ముద్రగడ పద్మనాభంకు ఘనంగా నివాళులర్పించారు.

# ఒక్క మాటంటే సరిపోతుంది గదా!



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి సాహసం చాలా ఎక్కువనటంలో, మాటల ఉధృతి ఎక్కువనటంలో, మనసులో ఏ మాట ఉన్నా నిస్సంకోచంగా బయటకు అంటారనటంలో ఎటువంటి సందేహం లేదు. తను ముఖ్యమంత్రి కాకముందు ఈ విషయాలు రాష్ట్ర ప్రజలకు గాని, పొరుగునే గల మరొక తెలుగు రాష్ట్రం ఏపీ ప్రజలకు గాని ఎంతమాత్రం తెలియవు. ఈ ఏడాదిన్నరలో తను నానాటికి విజృంభిస్తున్న తీరుతో ఆయన భాషా సంస్కృతులు, సంస్కారం పెరిగిన తీరు ఎటువంటివో అందరికీ ఇప్పటికే అర్థమైపోయాయి. వీటన్నింటి మధ్య ఆయన తన గురించి మరొక మాట చెప్తే కొన్ని విషయాలు పరిష్కారం అవుతాయనిపిస్తున్నది. అది 'అవును నేను అబద్ధాల కోరునే' అని సహజమైన ధైర్యంతో నిజాయితీగా ప్రకటించటం.ముఖ్యమంత్రి అయిన ఏడాదిన్నరకాలంలో గానీ, అంతకుముందు పీసీసీ అధ్యక్షుడిగా ఎన్నికలు గెలిచేందుకు ఎన్నికల ప్రచారం జరిపిన మాసాలలో గానీ ఆయన మొత్తం ఎన్ని అబద్ధాలు చెప్పి ఉంటారు? చెప్పిన అబద్ధాలనే మళ్లీ మళ్లీ ఎన్ని సార్లు చెప్పి ఉంటారు? అవి అబద్ధాలని ప్రజలు కొన్నిసార్లు వెంటనే గ్రహించలేకపోయినా, గ్రహించిన తర్వాత కూడా, అవే అబద్ధాలను అంతే నిర్భీతిగా చెప్పినవి ఎన్ని ఉండొచ్చు? అన్నీ కాకున్నా కనీసం కొన్నింటిని 'అబద్ధాలు, అబద్ధాలు' అని ప్రజలు బాహాటంగానే వ్యాఖ్యానిస్తున్నా, లెక్కచెయక మళ్లీ మళ్లీ చెప్పిన అబద్ధాలు ఏవైనా ఉంటాయి? వాటిలో ఈ తేదీ వరకు కూడా ఇంకా చెప్తున్నవేమిటి? మొదటినుంచి గల అబద్ధాలకు కొత్తగా తోడవుతున్నవేమిటి? ఈ విషయాలన్నింటిని ప్రజలు ఎట్లా తీసుకుంటున్నారన్నది అట్లుంచి ముఖ్యమంత్రి సహచర మంత్రులు, తన పార్టీ వారు ఏమి ఆలోచిస్తుండవచ్చు? రాష్ట్ర కాంగ్రెస్ పరిశీలకురాలిగా నియమితురాలైన మీనాక్షి నటరాజన్ అనే అసమర్థ సజ్జనురాలి దృష్టికి ఈ విషయాలు వచ్చి ఉంటాయా? సిసలైన గాంధేయవాది అనే ప్రచారం గల ఆమె 'అసత్యం ఒక పాతకం' అని చెప్పిన గాంధీజీ మాట ప్రకారం, తమ ముఖ్యమంత్రి 'అసత్య పరంపర' గురించి ఏమనుకుంటుండవచ్చు? ఆయనను ఇది వలదని ఏమైనా వారించి ఉంటారా? పరిస్థితిని ఏఐసీసీ నాయకత్వం దృష్టికి తీసుకువెళ్లి ఉండవచ్చునా? అదేమీ ఎంతమాత్రం జరిగినట్టు లేదు. జరిగితే రేవంత్ రెడ్డి అసత్యాలు, అసభ్య దూషణలు పూర్తిగా మానకున్నా కనీసం నానాటికి ఈ విధంగా రెచ్చిపోయి ఉండేవికావు. దురదృష్టవశాత్తు, పైన అనుకున్నవిధమైన తన అబద్ధాల మొత్తం జాబితాను ఎవరూ మొదటినుంచి లెక్కలుకట్టి రాస్తున్నట్టు లేదు. అదేవిధంగా తన అసభ్యమైన, అనాగరికమైన మాటలను. పాత పత్రికల ఫైళ్లు తిరగవేసి ఇప్పటికైనా తయారుచేయటం అవసరం. వాటిని పెద్ద వ్యాఖ్యానాలు ఏమి లేకుండా ఇంగ్లీషు, హిందీ భాషల్లోకి కూడా అనువాదం చేసి, ప్రచురించి, ఢిల్లీలో అన్ని పార్టీల వారికి, అధికారులకు, మీడియాకు పంపిణీ చేయాలి. దేశ రాజకీయ చరిత్రలోనే ఏ ముఖ్యమంత్రి కూడా ఇంతగా పతనమై మాట్లాడని, వ్యవహరించని తీరు ఎటువంటిదో అందరికీ తెలియాలి. తెలంగాణకు దేశస్థాయిలో ఒక ప్రత్యేకమైన గుర్తింపు ఉన్నది. అది రైతాంగ పోరాటం కాలం నుంచి మొదలై ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ కాలం మీదుగా, ఆ తర్వాత సాధించిన అభివృద్ధిని ఆలంబన చేసుకుంటూ సాగింది. అటువంటి రాష్ట్రానికి ఇటువంటి ముఖ్యమంత్రి అని తెలిసి, అప్పుడు అందరు ముక్కున వేలు వేసుకోగలరు. సోనియా, రాహుల్, ఖర్గేలకు అప్పటికైనా కండ్లు తెరుచుకొని ఈ పెద్దమనిషిని అదుపు చేయగలరని ఆశించాలి. జాతీయస్థాయిలో రేవంత్ రెడ్డి ప్రతిష్ఠ ఆయన 'బీహార్ డీఎన్ఏ' అన్ననాటి నుంచి మొదలైంది. ఈ టెక్నాలజీ యుగంలో అన్నీ నిమిషాలలో వ్యాపించిపోతాయి. 'తోటకూర కాడనే' అన్నట్లు ఆయనను కాంగ్రెస్ నాయకత్వం అప్పుడే నియంత్రించి ఉంటే పరిస్థితి ఇట్లా ఉండేది కాదు. ఆ నాయకత్వం కూడా ఎంత బలహీనంగా మారిందంటే, వారికిప్పుడు కేంద్ర అధికారం ఎట్లాగూ పగటి కలే గనుక, కనీసం వీలైనన్ని రాష్ట్రాల్లో అధికారం నెరపటం, పార్టీ అవసరాల కోసం నిధులు తెప్పించుకోవటం మాత్రమే దృష్టిలో ఉన్నాయి కనుక రేవంత రెడ్డికి ఎదురులేదు.


కానీ, మొదటి అబద్ధపు మాటేమిటి? నిజాలేమిటో అందరికి కండ్లెదుట కనిపిస్తున్నా అబద్ధాలు ఆడవలసిన అగత్యం ఏమి వచ్చింది? నిజానికి ఏమీ లేదు. ఆయన ఇప్పుడు, సమస్యలపై చర్చలు జరిపితే తప్పేమిటని, వివాదాలను పరిష్కరించుకోవద్దా అని, ఏపీ పొరుగు రాష్ట్రం కదా అని, వివాదాలు తేలితే తెలంగాణకు ఎంతో ఉపయోగమని, కేంద్రం పిలిస్తే పోకుండా ఎట్లా ఉంటామని ఎంతో తార్కికమైన ప్రశ్నలు వేస్తున్నారు. ఆ తర్కంలో పొరపాటు ఎంతమాత్రం లేదు. ఇది మొదట కూడా ఉండిన తర్కమే. ఆయన ఆ తర్కం మొదటనే చేసి, ఆ కారణాల వల్ల బనకచర్ల చర్చలకు వెళు న్నట్లు మొదటనే చెప్పవలసింది కదా? కానీ, ఆ అంశం అజెండాలో ఉంటే చర్చలకు పోయే ప్రసక్తే లేదని కరాకండిగా ఎందుకు ప్రకటించినట్టు? స్పష్టత లేకనా? నిజాయితీతో కూడిన వైఖరి లేకనా? నిజాయితీ లేని తనాన్ని కప్పిపుచ్చుకునేందుకా? ఆంధ్ర అనుకూలపు మొగ్గు గల నీటిపారుదల సలహాదారు బోల్తా కొట్టించినందుకా?ఈ హామీల అమలు అబద్ధాల మాట అట్లుంచి ఇందులోని చమత్కారాన్ని గమనించాలి. మ్యానిఫెస్టో చెప్పింది మొదటి ఏడాదిలోనే 2 లక్షల ఉద్యోగాలని. జటప్రోలులో రేవంత్ రెడ్డి అంటున్నది రెండున్నరేండ్ల పాలన పూర్తయ్యేసరికి 1 (అక్షరాల ఒకటి) లక్ష అని. మళ్లీ బనకచర్లకు వద్దాం. ఒకవైపు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు తెలంగాణకు నీళ్ల విషయంలోనే గాక అనేక నష్టాలు చేస్తుండగా, అదే జటప్రోలు సభలో రేవంత్ రెడ్డి తనను ఈ ప్రాంతానికి ఎన్నెన్నో మేళ్లు చేశారాంటూ ఆకాశానికెత్తారు. ఇంకా ఫలానాది చేయండంటూ వినతిపత్రం ఒకటి సమర్పించారు. ఆ కోర్కెలు చేయకపోతే పోరాటం ఎట్లా చేయాలో తనకు తెలుసునట. ఈ ఏడాదిన్నరలో తన తీరును పరిశీలించగా ఒకటనిపిస్తున్నది. ఆయన అబద్ధాలు, దూషణలు మామూలు సమయంలో మామూలు స్థాయిలో ఉంటాయి. అబద్ధపు వైఫల్యాలు బయటపడి ఒత్తిడికి గురైనప్పుడు మామూలుకన్న పైస్థాయికి చేరుతాయి. వత్తిడి పెరిగిన కొద్దీ అసాధారణ స్థాయికి పెరుగుతుంటాయి. తన స్వరం కూడా అందుకు అనుగుణంగా పైకి పోతుంది. మాటలు ఏకే-47 వలె పేలుతుంటాయి. ఆయా అనుపాతాలను గ్రాఫ్‌లుగా గీయగలిగితే ఇది బాగా అర్థమవుతుంది. బనకచర్ల వరుస అబద్ధాల తర్వాత శుక్రవారం నాడు జటప్రోలు గ్రాఫ్ ఆ మూడవది అయిన అసాధారణ స్థాయిలోనే తోచింది. ఆయన ఈ శ్రమలన్నీ పడటం కన్న, మొదట అనుకున్నట్టు, 'అవును నేను అబద్ధాల కోరునే' అని ఒక్క మాట ధైర్యం చేసి నిజాయితీగా అనివేస్తే తనకు, ప్రజలకు అనేక సమస్యలు తీరుతాయి గదా.

## రోజువారీ డేటా, 30 రోజుల వ్యాలిడిటీతో రీఛార్జ్ ప్లాన్.. తక్కువ ధరకే..!

జియో, ఎయిర్‌టెల్, వోడాఫోన్ ఐడియా రీఛార్జ్ ధరల పెంపుతో అనేక మంది యూజర్లు కు పోర్టింగ్ అవుతున్నారు. దీంతోపాటు 4+, 5 నెట్ వర్క్ అందుబాటులోకి రానుండడం, తక్కువ ధరకే మెరుగైన ప్రయోజనాలు అందించడంతో వైపు మొగ్గుచూప ుతున్నారు. దీంతోపాటు ప్రభుత్వ రంగ సంస్థ బీఎస్ఎన్ఎల్ (భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్) తక్కువ ధరలో అధిక డేటాతో కూడిన ప్రయోజనాలను అందిస్తోంది.ప్రస్తుతం అనేక ఆకట్టుకొనే ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్ లను అందిస్తోంది. ఇతర ప్రైవేటు టెలికాం సంస్థల ప్లాన్ ల ధరలతో పోలిస్తే తక్కువ ధరకే సేవలు అందిస్తోంది. ఇటీవల 30 రోజుల వ్యాలిడిటీతో తక్కువ ధర రీఛార్జ్ ప్లాన్ అందుబాటులోకి వచ్చింది. మరియు 2 రోజువారీ డేటాను కూడా పొందవచ్చు. రూ.229 ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్ ద్వారా 30 రోజుల వ్యాలిడిటీని పొందవచ్చు. అన్‌లిమిటెడ్ కాలింగ్, రోజువారీ 100 లను అందిస్తోంది. ఈ ప్లాన్ లో భాగంగా రోజువారీ 2 డేటాను వినియోగించుకోవచ్చు. అంటే ప్లాన్ వ్యాలిడిటీలో 60 డేటాను పొందవచ్చు. 2 డేటాతో, 30 రోజుల వ్యాలిడిటీని కేవలం తక్కువ ధరకే అందిస్తోంది. దీంతోపాటు బీఎస్ఎన్ఎన్ రూ.1999 ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌తో అన్‌లిమిటెడ్ కాలింగ్ సహా రోజువారీ 100 లను పొందవచ్చు. దీంతోపాటు మొత్తంగా 600 హైస్పీడ్ డేటాను పొందవచ్చు. ఈ డేటా వ్యాలిడిటీ 365 రోజులు ఉంటుంది. అంటే రోజువారీ డేటా వినియోగంపై ఎటువంటి పరిమితి లేదు. దీంతోపాటు మరిన్ని ప్రయోజనాలను పొందవచ్చు. బీఎస్ఎన్ఎల్ రూ.2,399 ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్ ద్వారా 395 రోజుల వ్యాలిడిటీని కలిగి ఉంది. అంటే సగటున రూ.190 ఖర్చు కానుంది. ఈ ప్లాన్‌లో భాగంగా అన్‌లిమిటెడ్ కాలింగ్ సహా రోజుకు 100 లను పొందవచ్చు. రోజుకు 2 డేటాను పొందవచ్చు. ఈ ప్లాన్‌లో భాగంగా ట్యూన్స్, హార్డీ గేమ్స్, ఛాలెంజర్ అరీనా గేమ్స్ ప్రయోజనాలకు కూడా పొందవచ్చు.దీంతోపాటు తక్కువ ధరలో ఎక్కువ వ్యాలిడిటీ కలిగిన ప్లాన్ కోసం మరో రీఛార్జ్ ప్లాన్‌ను కలిగి ఉంది. ఈ రూ.197 ప్రీపెయిడ్ రీఛార్జ్ ప్లాన్‌లో భాగంగా 70 రోజుల వ్యాలిడిటితో వస్తుంది. సిమ్ కార్డు యాక్టివ్‌గా ఉండాలనే భావించే వారికోసం ఈ ప్లాన్ ఉపయోగపడుతుంది. ఈ ప్లాన్‌లో భాగంగా మొదటి 15 రోజులపాటు రోజువారీ 2డేటా, కాలింగ్ సహా ప్రయోజనాలను పొందవచ్చు.గిజ్‌బాట్ తెలుగు వెబ్‌సైట్ గ్యాడ్జెట్లు సహా ఇతర టెక్ న్యూస్‌కు సంబంధించిన ఆసక్తికరమైన తాజా వార్తలను అందిస్తుంది. వివిధ సోషల్ మీడియాల ద్వారా సరికొత్త వార్తలను ఎప్పటికప్పుడు యూజర్లకు చేరవేస్తుంది. తాజా వార్తల కోసం సోషల్ మీడియా ఖాతాలతో కనెక్ట్ అవ్వండి. మీకు ఏదైనా వార్త నచ్చితే లైక్ చేయండి. కామెంట్ చేయడం మర్చిపోవద్దు. అలానే మీతోటి స్నేహితులతో ఈ వార్తను పంచుకోగలరు.


## విజయవంతంగా కక్ష్యలోకి ఈవోఎస్-08 ఉపగ్రహం, ఎస్ఎస్ఎల్వీ -డీ 3 రాకెట్ నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి..





ఇస్రో చేపట్టిన మరో ప్రయోగం విజయవంతమైంది. శుక్రవారం ఉదయం నెల్లూరు జిల్లా శ్రీహరికోట ( షాంనుంచి ఎస్ఎస్ఎల్వీ -డీ 3 రాకెట్‌ను నింగిలోకి పంపింది.షార్‌లోని మొదటి లాంచ్ ప్యాడ్ నుంచి ఈ వాహక నౌక నింగిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రయోగం ద్వారా ఈవోఎస్-08 ఉపగ్రహాన్ని విజయవంతంగా కక్ష్యలోకి ప్రవేశపెట్టారు.చిన్న చిన్న శాటిలైట్లను అభివృద్ధి చేయటం, అందుకు అనుకూలమైన పేలోడ్ పరికరాలను రూపొందించే లక్ష్యంలో భాగంగా ఇస్రో ఈ ప్రయోగాన్ని చేపట్టింది.ఇస్రో ఎస్ఎస్ఎల్వీ-డీ3 ప్రయోగం విజయవంతం.. విపత్తు నిర్వహణలో సాయపడటమే లక్ష్యం (వీడియోతో)'ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్' ఈవోఎస్-08ను (తక్కువ ఎత్తులోని భూ కక్ష్యలోకి ప్రవేశపెట్టడం ఈ మిషన్ లక్ష్యం. విపత్తు నిర్వహణలో సమాచారం ఇచ్చేందుకు ఈ ఉపగ్రహం ఉపయోగపడనుంది. పర్యావరణం, ప్రకృతి విపత్తులు, అగ్ని పర్వతాలపై ఇది పర్యవేక్షించనుంది

## ఏఐ గర్ల్‌ఫ్రెండ్స్.. వస్తున్నారహో!



ఏఐ ఏరియా

'నాకు ఒక్క గర్ల్‌ఫ్రెండ్ కూడా లేదు' అని ఇక ముందు బాధపడనక్కర్లేదు!

ఈ గర్ల్‌ఫ్రెండ్స్‌తో హాయిగా సంభాషించవచ్చు..

'నాకు ఒక్క గర్ల్‌ఫ్రెండ్ కూడా లేదు' అని ఇక ముందు బాధపడనక్కర్లేదు.


ఎందుకంటే ఇప్పుడు ఏఐ గర్ల్‌ఫ్రెండ్ ట్రెండ్ నడుస్తోంది. ఈ గర్ల్‌ఫ్రెండ్స్‌తో హాయిగా సంభాషించవచ్చు. మనసులోని భావాలను పంచుకోవచ్చు. సలహాలు అడగవచ్చు. ఫొటోలు దిగవచ్చు. ప్రపంచవ్యాప్తంగా యువతలో ఎంతోమంది ఒంటరితనంలో బాధపడుతున్నారు. డిప్రెషన్ బారిన పడుతున్నారు. అలాంటి వారికి ఈ ఏఐ గర్ల్‌ఫ్రెండ్స్ స్నేహహస్తాన్ని చాస్తున్నాయి.'నాకంటూ ఒకరు ఉన్నారు' అని భరోసా ఇస్తున్నాయి. ఏఐ డేటింగ్, ఏఐ గర్ల్‌ఫ్రెండ్స్...లాంటి స్టార్టప్‌లు యూత్‌ను పలకరిస్తున్నాయి. 'హోలీ ఫ్యాన్స్' స్టార్టప్ ఇప్పటికే దూసుకుపోతుంది. 'వేర్‌యాజ్'లోని సౌలభ్యం ఏమిటంటే యూజర్లు ఐడియల్ వర్చువల్ గర్ల్‌ఫ్రెండ్‌ను క్రియేట్ చేసుకోవచ్చు.ఏఐ గర్ల్‌ఫ్రెండ్ చాట్-బాట్‌తో మరో మనిషితో మాట్లాడుతున్నట్లే కృత్రిమ గర్ల్‌ఫ్రెండ్‌తో సహజమైన భాషలో మాట్లాడవచ్చు. అడ్వాన్స్‌డ్ మోడల్స్ ఆఫ్ ఏఐలో 'ఏఐ గర్ల్‌ఫ్రెండ్ సిమ్యూలేటర్' ఒకటి. దీనిలో త్రీడి టెక్నాలజీ, ఏఆర్, వర్చువల్ రియాలిటీ ఫీచర్‌లు ఉంటాయి. మోస్ట్ రియలిస్టిక్ ఎక్స్‌పీరియన్స్‌ను యూజర్‌లకు చేరువ చేయడం ఏఐ గర్ల్‌ఫ్రెండ్ చాట్-బాట్ లక్ష్యం.

# అదరగొడుతున్న మ్యూచువల్ ఫండ్స్ ఎస్ఐపీ వృద్ధి.. పెట్టుబడిదారులకు పండగే..!




భారతదేశంలో మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టే వారి సంఖ్య ఇటీవల కాలంలో బాగా పెరిగింది. భారతదేశంలో మ్యూచువల్ ఫండ్స్ జూలైలో అత్యధికంగా రూ. 23,332 కోట్ల ఎస్ఐపీల ఇన్‌ఫ్లోను సాధించిందని ఇటీవల ఓ నివేదిక వెల్లడించింది. ఈ ఇన్‌ఫ్లో జూన్‌లో రూ. 21,262 కోట్లుగా ఉంది. సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్‌ల ఇన్‌ఫ్లో ఇటీవలి పెరుగుదల కారణంగా మొత్తం మ్యూచువల్ ఫండ్ నిర్వహణలో ఆస్తులు (ఏయూఎం) జూన్‌లో 60.89 లక్షల కోట్ల నుంచి జూలైలో 64.69 లక్షల కోట్లకు చేరుకున్నాయి. అసోసియేషన్ ఆఫ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్ ఇండియా డేటా ప్రకారం గత నెలలో ఈక్విటీ ఫండ్స్‌లోకి మొత్తం ఇన్‌ఫ్లోలు 8.6 శాతం క్షీణించి రూ. 37,113.4 కోట్లకు చేరాయి. ఇది జూన్‌లో రూ. 40,608.19 కోట్లు ఉండగా, మ్యూచువల్ ఫండ్‌లలో ఈక్విటీ ఇన్‌ఫ్లో నమోదైన అత్యధికంగా మారింది. ఓపెన్-ఎండ్ ఈక్విటీ ఫండ్స్‌లోకి ఇన్‌ఫ్లోలు 41 నెలలుగా సజావుగా ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. ముఖ్యంగా జూలైలో సెన్సెక్స్ 3.43 శాతం, నిఫ్టీ 3.92 శాతం పెరిగింది. రిటైల్ ఇన్వెస్టర్లు మ్యూచువల్ ఫండ్స్‌లో నిరంతరం పెట్టుబడులు పెట్టడం వల్ల పరిశ్రమ వృద్ధి రేటు సానుకూలంగా ఉందని ఏఎంఎఫ్ఐ చీఫ్ ఎగ్జిక్యూటివ్ వెంకట్ చలసాని చెబుతున్నారు. ప్రస్తుతం రిటైల్ పెట్టుబడిదారుల ఆర్థిక వ్యూహంలో మ్యూచువల్ ఫండ్స్ ఒక ముఖ్యమైన భాగంగా మారాయి. సెక్టోరల్ మరియు థీమాటిక్ ఫండ్స్‌లో గరిష్ట పెట్టుబడి కనిపిస్తోంది. జూలైలో ఈ విభాగంలో రూ.18,386.35 కోట్ల నికర పెట్టుబడి వచ్చింది. జూలైలో డెట్ మ్యూచువల్ ఫండ్స్‌లో రూ.1,19,587.60 కోట్ల నికర ఇన్‌ఫ్లో కూడా ఉంది. దీనికి విరుద్ధంగా జూన్‌లో రూ.1,07,357.62 కోట్ల నికర రాబడి నమోదైంది. స్వల్పకాలిక లిక్విడ్ ఫండ్ కేటగిరీలో రూ.70,060.88 కోట్లు, మనీ మార్కెట్ ఫండ్స్‌లో రూ.28,738.03 కోట్ల నికర ఇన్‌ఫ్లో ఉంది. జూలై పూర్తి నెలలో ఎఫ్‌పీఐలు ఈక్విటీ, డెట్‌లో రూ. 54,727 కోట్లను రాబట్టాయి. ఎన్ఎస్‌డీఎల్ డేటా ప్రకారం జూలైలో ఎఫ్‌పీఐలు ఈక్విటీలో రూ.32,364 కోట్లు, డెట్‌లో రూ.22,363 కోట్లు పెట్టుబడి పెట్టారు. ఎఫ్‌పీఐ కార్యకలాపాలు గ్లోబల్ ఈక్విటీ మార్కెట్ల పనితీరు, డాలర్ ఇండెక్స్, పెరుగుతున్న భౌగోళిక రాజకీయ సంఘటనల వల్ల ప్రభావితమవుతాయి.

# మీ ఫోన్ హ్యాక్ కాకూడదంటే ఈ టిప్స్ పాటించండి



ప్రస్తుత కాలంలో బ్యాంకింగ్ కార్యకలాపాలన్నీ ఆన్?లైన్?లోనే జరుగుతున్నాయి. దీంతో చాలా మంది బ్యాంకు లకు వెల్లడం మానేశారు. సులభంగా మొబైల్ బ్యాంకింగ్?, నెట్ బ్యాంకింగ్? చేయడానికే అలవాటు పడ్డారు.ఆన్‌లైన్ బ్యాంకింగ్ వల్ల ఆర్థిక కార్యకలాపాలు చాలా సులభతరంగా మారాయి. కానీ అదే సమయంలో సైబర్ నేరాలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి. సైబర్ నేరగాళ్లు నిరంతరం కొత్త కొత్త విధానాలతో వ్యక్తులను, సంస్థలను మోసాలకు పాల్పడుతున్నారు. అందుకే ప్రతి ఒక్కరూ బ్యాంకింగ్ స్కామ్స్? గురించి.. డిజిటల్ పేమెంట్స్? మోసాల గురించి తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలి.భారతీయ అగ్ని క్షిపణి పితామహుడు ఆర్ఎన్ అగర్వాల్ కన్నుమూతప్రస్తుతం ఆన్లైన్ మోసాలు పెరిగాయి. ఓ లింక్ పంపి దానిని క్లిక్ చేయమని ప్రోత్సహించేలా మెసేజ్ పెడుతున్నారు. కొందరు గ్రహించి తిరస్కరిస్తున్నారు. కానీ మరి కొందరూ ఎదో ఆశతో నొక్కుతున్నారు. దీంతో వారికి తెలియకుండానే మీ ఖాతాలోని డబ్బు మాయమైపోతుంది. ఆన్‌లైన్ మోసాల బారిన పడకుండా ఉండాలంటే ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో ఇప్పుడు తెలుసుకుందాం. ఆన్‌లైన్ మోసాలు ఎక్కువగా మొబైల్ ఫోన్ల ద్వారానే జరుగుతున్నాయి. అందువల్ల భద్రతా చర్యలు తీసుకోవాలి. సైబర్ స్కామర్‌లు స్కామ్‌లను నిర్వహించడానికి తరచుగా వినియోగదారు స్మార్ట్‌ఫోన్ %వూా%ని ఉపయోగిస్తారు. ఇవి మిమ్మల్ని రూపంలో హెచ్చరించగలవు. ఇది నిర్దిష్ట అప్లికేషన్‌లోని సున్నితమైన డేటాను లీక్ చేయగలదు. అందుకే స్మార్ట్ ఫోన్ వినియోగదారులు ఎప్పటికప్పుడు సాఫ్ట్ వేర్ ను అప్ డేట్ చేసుకోవాలి. దీనివల్ల మోసాల బారిన పడే ప్రమాదం తగ్గుతుంది. ఢిల్లీ- అమరావతి మధ్య ఇండిగో విమాన సర్వీసులు.. ఎప్పటి నుంచి అంటే..?సైబర్ నేరస్థులు తరచుగా స్పామ్, హానికరమైన లింక్‌లను రూపంలో పంపుతారు. లాభదాయకమైన ఆఫర్ల రూపంలో ఉంటాయి. ట్రస్ట్ లింక్‌లపై క్లిక్ చేయడం ద్వారా మీ మొబైల్‌ను హ్యాక్ చేయవచ్చు. సైబర్ మోసగాళ్లు ఇటీవల సిమ్ స్వాప్ స్కామ్‌లు చేస్తున్నారు. ఇందుకోసం నకిలీ సిమ్ కార్డులను ఉపయోగిస్తున్నారు. ఈ స్కామ్ బారిన పడకుండా ఉండేందుకు స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు తమ సిమ్‌ను పాస్‌వర్డ్‌తో లాక్ చేయాలి. పాస్‌వర్డ్‌ను ఎట్టిపరిస్థితుల్లో కూడా ఎవ్వరికీ ఇవ్వొద్దు. బయట ఉన్నప్పుడు, మీ ఫోన్‌లో డేటా అయిపోతున్నప్పుడు పబ్లిక్ %ఔఱ-ఫీఱ%ని ఉపయోగించాల్సిన అవసరం ఉన్నట్లయితే, స్మార్ట్‌ఫోన్‌లో %ఞూచీ%ని డౌన్‌లోడ్ చేసుకోండి. ఇది మీ ఫోన్‌ను మోసాల నుండి రక్షిస్తుంది. స్మార్ట్‌ఫోన్ వినియోగదారులు తమ ఆధార్, బ్యాంకింగ్ సమాచారం యొక్క డిజిటల్ కాపీని ఫోన్‌లో ఉంచుతారు. కానీ సైబర్ అటాకర్లు ఫోన్ ని హ్యాక్ చేసి వాటిని తీసుకునే అవకాశం ఉంది. అందుకే ఫొటోల కోసం సెక్యూరిటీ పాస్ వర్డ్ పెట్టడం మంచింది.

# ఏకకాలంలో రెండేసి రాష్ట్రాలకు ఎన్నికలు: రాజీవ్ కుమార్



లోక్‌సభ ఎన్నికలు ముగిసిన తర్వాత తిరిగి పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికల నిర్వహణకు కేంద్ర ఎన్నికల కమిషన్ కసరత్తు చేస్తోంది. ఇందులో భాగంగా జమ్మూకశ్మీర్ హర్యానా(అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్‌ను ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ శుక్రవారం ప్రకటించారు. మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ తర్వాత ప్రకటిస్తామని తెలిపారు. జమ్మూకశ్మీర్, హర్యానా అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలదీనిపై రాజీవ్ కుమార్ మరింత వివరణ ఇస్తూ, గత పర్యాయం మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికలను ఏకకాలంలో నిర్వహించామని, అప్పుడు జమ్మూకశ్మీర్ ఎన్నికల అంశం తెరపైకి రాలేదని అన్నారు. ఈ ఏడాది నాలుగు ఎన్నికలు ఉన్నాయని, ఇవి పూర్తయిన వెంటనే ఐదో రాష్ట్రానికి అసెంబ్లీకి ఎన్నికలు ఉంటాయని చెప్పారు. జమ్మూకశ్మీర్, హర్యానా, మహారాష్ట్ర, జారా?ండ్, ఢిల్లీ ఎన్నికలు వరుసగా జరగాల్సి ఉన్నాయని చెప్పారు. భద్రతా బలగాలు అందుబాటులో ఉండే విషయాన్ని పరిగణనలోకి తీసుకుని రెండేసి రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయించినట్టు చెప్పారు. దీనికి తోడు, మహారాష్ట్రలో వర్షాలు కురుస్తుండటంతో పాటు వరుసగా పలు పండుగలు ఉండటం కూడా కారణాలని చెప్పారు.

## ఏఐ రంగంలో వెనుకపడ్డ గూగుల్.. కారణం ఇదే!

ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రేస్‌లో టెక్ దిగ్గజం గూగుల్ వెనుకపడి ఉంది. దీనికి ప్రధాన కారణం రిమోట్ వర్క్ కాంపిటీటివ్ డ్రైవ్ కంటే వర్క్-లైఫ్ బ్యాలెన్స్‌కి ప్రాధాన్యమివ్వడమే అని గూగుల్ మాజీ సీఈఓ 'ఎరిక్ స్మిత్'ఆరోపించారు.స్టాన్‌ఫోర్డ్ యూనివర్శిటీలో ఎరిక్ స్మిత్ మాట్లాడుతూ.. ఓపెన్‌ఏఐ, ఆంత్రోపిక్ వంటి స్టార్టప్‌లు ఏఐ రంగంలో గణనీయమైన వృద్ధి సాధిస్తున్నాయని వెల్లడించారు. అయితే గూగుల్ ఏఐ రంగంలో విజయం సాధించడం కంటే కూడా వర్క్-లైఫ్ బ్యాలెన్స్, త్వరగా ఇంటికి వెళ్లడం వర్క్ ఫ్రమ్ హోమ్ వంటివి చాలా ముఖ్యమని గూగుల్ భావించిందని ఆయన అన్నారు.2001 నుంచి 2011 వరకు గూగుల్ సీఈఓగా వ్యవహరించిన ఎరిక్ స్మిత్ వేగవంతమైన సాంకేతిక పరిశ్రమలో పోటీ పడేందుకు అవసరమైన విధానాలను గురించి వెల్లడించారు. ఉద్యోగులను ఇంటి నుంచి పని చేయడానికి లేదా అనువైన షెడ్యూల్‌లను నిర్వహించడానికి అనుమతించడం వల్ల ప్రత్యర్థితో పోటీ పడలేమని పేర్కొన్నారు.గతంలో స్మిత్ ఆఫీస్ నుంచి పని చేయడానికే ఎక్కువ ప్రాధాన్యత ఇచ్చారు. సమర్థవంతమైన నిర్వహణను నిర్మించడానికి.. ఆవిష్కరణలను ప్రోత్సహించడానికి ఇది కీలకమని వాదించారు. అయిత్ గూగుల్ ప్రస్తుత పని విధానాలు స్మిత్ క్యారెక్టరైజేషన్‌కు భిన్నంగా ఉన్నాయి. ప్రస్తుతం గూగుల్

# ఒకే స్కీమ్‌తో 2 బెనిఫిట్స్.. 'ఫ్రీడమ్ సిప్'తో అధిక రాబడి నెలకు రూ.10 వేల పెన్షన్!




మీరు మంచి పెట్టుబడి స్కీమ్ కోసం చూస్తున్నారా? ఒకటికి మించి బెనిఫిట్స్ ఇచ్చే పథకం కావాలనుకుంటే మీకు మ్యూచువల్ ఫండ్స్ ఫ్రీడమ్ సిప్ బెస్ట్ ఆప్షన్ అని చెప్పవచ్చు. ఇటీవలి కాలంలో చాలా మంది మ్యూచువల్ ఫండ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఫ్రీడమ్ సిప్ లో రెండు రకాల బెనిఫిట్స్ ఉంటాయి. అధిక రాబడి అందించడంతో పాటు నెల నెలా పెన్షన్ అందుకోవచ్చు. ఆ వివరాలు ఇప్పుడే తెలుసుకుందాం.ప్రధానాంశాలు:మ్యూచువల్ ఫండ్స్ పెట్టుబడులు మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టేందుకు రెండు మార్గాలు ఉంటాయి. ఒకటి ఒకేసారి పెద్ద మొత్తంలో లంప్‌సమ్ ఇన్వెస్ట్‌మెంట్ చేయడం. రెండోది సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ (%వాఎర్‌వమ్ఞఅష ×అజవర్‌ఎవత్రాశ్రీఖఅ%) ద్వారా నెల నెల కొద్ది కొద్దిగా పెట్టుబడి పెట్టడం. ఇటీవలి కాలంలో చాలా మంది సిప్ పెట్టుబడులు పెడుతూ మంచి రాబడులు అందుకుంటున్నారు. రూ.500 నుంచి ఎంతైనా ఇన్వెస్ట్ చేసేందుకు వీలుంటుంది. దీర్ఘకాలంలో అధిక రాబడులు అందుకోవచ్చు. అలాగే మ్యూచువల్ ఫండ్స్‌లో సిస్టమాటిక్ విత్ డ్రాయల్ ప్లాన్ (%వాబ్లూ%) సైతం ఉంటుంది. ఇందులో ఇన్వెస్ట్ చేసి నిర్దేశిత సమయం తర్వాత నెల నెలా పెన్షన్ తీసుకోవచ్చు. అయితే, ఈ రెండు బెనిఫిట్స్‌ని ఒకే స్కీమ్ ద్వారా పొందవచ్చు. కొన్ని మ్యూచువల్ ఫండ్ స్కీమ్స్ ఈ సౌకర్యాన్ని కల్పిస్తున్నాయి.ఐసీఐసీఐ బ్యాంక్ కొద్ది రోజుల క్రితం ఫ్రీడమ్ సిప్ పేరుతో కొత్త విధానాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఇందులో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్, సిస్టమాటిక్ విత్ డ్రావల్ ప్లాన్ రెండూ కలిసి ఉంటాయి. ఇందులో ఇన్వెస్ట్ చేసేందుకు ఒక నిర్దిష్ట కాల వ్యవధిని ఎంచుకోవాలి. 8 ఏళ్లు, 10 ఏళ్లు, 12 ఏళ్లు, 15 ఏళ్లు ఇలా మీకు నచ్చిన టెన్యూర్ ఎంచుకోవాలి. ఈ టెన్యూర్ వరకు మీకు నచ్చిన మొత్తంలో సిస్టమాటిక్ ఇన్వెస్ట్‌మెంట్ ప్లాన్ ద్వారా పొదుపు చేసుకుంటూ వెళ్లాలి. సాధారణంగా టెన్యూర్ ముగిసిన తర్వాత మీ కార్పస్ మొత్తం తిరిగి వచ్చేస్తుంది. కానీ, ఫ్రీడమ్ సిప్ ఎంచుకుంటే ఒకేసారి కార్పస్ ఇవ్వకుండా దానికి సిస్టమాటిక్ విత్ డ్రావల్ ప్లాన్ అప్లయ్ అవుతుంది.అంటే మీ సిప్ టెన్యూర్ పూర్తయిన తర్వాత ఒకేసారి డబ్బులు తీసుకోకుండా మీ అవసరాలకు అనుగుణంగా నెలవారీగా నిర్దిష్ట మొత్తాన్ని తీసుకోవచ్చు. దీన్నే సిస్టమాటిక్ విత్ డ్రావల్ ప్లాన్ అంటారు. మిగిలిన సొమ్ములను ఇతర స్కీమ్స్‌లో ఇన్వెస్ట్ చేస్తారు. ఇలా మీ డబ్బులపై మళ్లీ రాబడి వస్తుంటుంది. దీంతో మీకు డబుల్ బెనిఫిట్ కలుగుతుంది. మీ అవసరాలకు తగినట్లుగా నెల నెలా డబ్బులూ వస్తాయి. బతుకుదెరువు కోసం దుబాయ్ వెళ్లి.. వేల కోట్లకు అధిపతిగా!నెలకు రూ.10 వేల పెన్షన్ ఎలా?ఐసీఐసీఐ బ్యాంక్ వెబ్‌సైట్ ప్రకారం చూసుకుంటే నెలకు రూ.10 వేల పెన్షన్ ఎలా రావాలో తెలుసుకోవచ్చు. మీరు 8 ఏళ్ల పాటు నెలకు రూ.10 వేలు సిప్ చేశారు అనుకుందాం. మీ మెచ్యూరిటీ టెన్యూర్ మిగిసిన తర్వాత మీకు నెల కు రూ.10 వేలు వెనక్కి తీసుకునేందుకు అవకాశం ఉంటుంది. అంతకన్నా తక్కువా లేదా ఎక్కువ సైతం ఎంచుకోవచ్చు. ఒక వేళ మీరు 10 ఏళ్ల టెన్యూర్ ఎంచుకుంటే నెలకు రూ. 15 వేల చొప్పున %వాబ్లూ% తీసుకోవచ్చు. ఇదే ఫార్ములాను 30 ఏళ్ల వరకు కొనసాగించినట్లయితే నెలకు రూ.1.20 లక్షల వరకు అందుకోవచ్చు.బండ తిరుపతిరచయిత గురించిబండ తిరుపతిబండ తిరుపతి సమయం తెలుగులో డిజిటల్ కంటెంట్ ప్రొడ్యూసర్‌గా పనిచేస్తున్నారు. ఇక్కడ రోజూ బిజినెస్ రంగానికి సంబంధించిన వార్తలు రాస్తుంటారు. పర్సనల్ ఫైనాన్స్, ఇన్వెస్ట్‌మెంట్స్, మ్యూచువల్ ఫండ్స్, స్టాక్ మార్కెట్లు, బంగారం వెండి ధరలపై ఎప్పటికప్పుడు అప్‌డేట్లు అందిస్తుంటారు. తిరుపతికి జర్నలిజంలో ఐదేళ్లకుపైగా అనుభవం ఉంది. గతంలో ప్రముఖ మీడియా సంస్థల్లో బిజినెస్, నేషనల్, స్పోర్ట్స్ డెస్కుల్లో పనిచేశారు.... మరింత చదవండి

Editor, Printed, Published and Owned by Shaik Nazeer Ahmed Basha , H.NO. 3-104- 2 , Balajinagar, Kurnool - 518006, (A.P) , Printed at GK PUBLICATIONS , D.NO. 27/66, CHINNA MARKET, DIST. KURNOOL- 518001, ANDHRA PRADESH. E-mail : seemakiranamknl@gmail.com. RNI : APTEL / 2O18/ 76380, Cell : 9133399830, 8919971019. website : - www.seemaakiranam.com , www.seemakiranamnews.com , epaper.seemakiranamnews.com